అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 178 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 05 సోమవారం ఆగస్టు 2024 పేజీలు: 15 వెల: రూ. 6/-

# కొత్త రేషన్‌కార్డులు



పలు పథకాలకు రేషన్ కార్డే ప్రామాణికం

అర్హులను గుర్తించే పనిలో సర్కార్

జారీపై తెలంగాణ సర్కార్ కసరత్తు

సన్నబియ్యం పంపిణీ చేసే యోచనలో ప్రభుత్వం

మార్గదర్శకాల అనంతరం ప్రక్రియ ప్రారంభం

> కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడునెలలైనా కొత్త రేషన్‌కార్డుల జారీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇదే సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రేషన్‌కార్డు తప్పనిసరి చేస్తోంది. రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలను రేషన్‌కార్డు ఉన్నవారికే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రతీ ప్రభుత్వ పథకానికి రేషన్‌కార్డు తప్పనిసరి అయిన నేపథ్యంలో రాష్ట్రంలోని పేదలు కొత్త రేషన్‌కార్డుల జారీ కోసం ఎదురుచు చూస్తున్నారు.

**ఎడిటర్ అనిల్‌కుమార్ ఆగస్టు4,** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని నాటి పీసీసీ చీఫ్.. నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేర్చారు. పదేళ్లలో రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఈ విషయాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆరు గ్యారంటీలతోపాటు అనేక హామీలు ఇవ్వడం, బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలని డిసైడ్ అయ్యారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌ను గద్దె దించి.. కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడునెలలైనా కొత్త రేషన్‌కార్డుల జారీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇదే సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రేషన్‌కార్డు తప్పనిసరి చేస్తోంది. రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలను రేషన్‌కార్డు ఉన్నవారికే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రుణమాఫీ విషయంలో కూడా మొదట రేషన్‌కార్డు నిబంధన తెచ్చారు. కానీ, తర్వాత

మిగతా 2లో

# 2029లోనూ మాదే అధికారం

ప్రతిపక్షాల కూటమి రాసిపెట్టుకోవాలి

ప్రధాని తిరిగొచ్చేది నరేంద్ర మోడీనే

కేంద్ర హోం మంత్రి అమిత్ షా



ఇప్పుడే కాదు 2029లో కూడా కేంద్రంలో అధికారం ఎన్‌డిఎదే అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఈ విషయాన్ని రాసిపెట్టుకోవాలని, 2029లో కేంద్రంలో ఉండేది బిజెపి సారధ్యపు కూటమి ప్రభుత్వమే అన్నారు. స్థానికంగా మణిమజ్రా నిరంతర నీటి సరఫరా పథకానికి ఆదివారం ఆయన ప్రారంభోత్సవం జరిపారు.

2

# బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధం

అక్టోబర్ 4న ధ్వజారోహణంతో ప్రారంభం

8న శ్రీవారి గరుడసేవ, 9న స్వర్ణరథం,

11న రథోత్సవం, 12న చక్రస్నానం

టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి

2



## ఎట్టి పరిస్థితుల్లో థర్మల్ పవర్ ప్లాంట్‌లో

# విద్యుత్ ఉత్పత్తి జరగాలి

5వ యూనిట్ మార్చి నాటికి పూర్తి చేయాలి

కార్మికుల క్వార్టర్ల నిర్మాణానికి టెండర్లు పిలవాలి

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

వచ్చే ఏడాది మార్చి కల్లా ఎట్టి పరిస్థితిలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగాల్సిందేనని, అందుకు ఏర్పాట్లు చేసుకోవాలని జెన్‌కో అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.



2

# మాధవీలత ఎక్కడా....

పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది స్థానాల్లో గెలిచిన బీజేపీ

హైదరాబాద్‌లో ఓటమిపాలైనా బీజేపీ అభ్యర్థి

ఫలితాల అనంతరం కనిపించని మాదవీలత జాడ

ఓటమి నుంచి తేరుకోలేదా...



**హైదరాబాద్, ఆగస్టు 4,** భారతీయ జనతా పార్టీలో ఓడినా, గెలిచినా నేతలు యాక్టివ్ గా ఉంటారు. ఎందుకంటే ఇక్కడ నేతలు గెలుపోటములు చూడరు. పార్టీ బలోపేతంపైనే దృష్టి పెడతారు. మిగిలిన రాజకీయ పార్టీల తరహాలో గెలిస్తే ఒకలా, ఓడితే మరోలా వ్యవహరించరు. అలా కనిపించరు కూడా. రాజకీయాల్లో కేవలం బీజేపీలో కనిపించే అరుదైన దృశ్యమే అది. అయితే పార్లమెంటు ఎన్నికలు జరిగిన తర్వాత హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కొంపల్లె మాధవీలత మాత్రం ఎన్నికల ఫలితాల తర్వాత గాయబ్ అయ్యారు. ఎన్నికల సమయంలో మిగిలిన బీజేపీ అభ్యర్థులను మించిన ప్రచారం ఆమెకు సోషల్ మీడియాలోనూ, ప్రధాన మీడియాలోనూ లభించింది. గత పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఎనిమిది స్థానాల్లో విజయం సాధించింది. కానీ హైదరాబాద్ లో మాత్రం గెలవలేకపోయింది. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తిరిగి గెలవడంతో మాధవీలత మళ్లీ కనిపించడం మానేశారు. నిజానికి మాధవీలత అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చారు. సోషల్ మీడియాలో హిందూ ధర్మంపై ఆమె చేసిన ప్రసంగాలు వైరల్ కావడంతో పాటు పాతబస్తీలో తమకు సరైన నేత దొరికిందని బీజేపీ భావించింది. రాష్ట్ర స్థాయి నేతలను పక్కన పెట్టి మరీ ఢిల్లీ స్థాయిలోనే మాధవీలత పేరు హైదరాబాద్ పార్లమెంటు స్థానానికి అభ్యర్థిగా ఎంపిక చేశారు. దీంతో రాష్ట్ర స్థాయి నేతలు కూడా ఆమెకు టిక్కెట్ రావడంతోనే ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. మాధవీలత ప్రచారం కూడా విభిన్న శైలిలో కొనసాగింది. వివాదాన్ని కూడా అనేకమార్లు రేపింది. ప్రార్థనాలయాలపై విల్లు ఎక్కుపెట్టినట్లు పోజులివ్వడంతో పాటు ఆమె ప్రసంగాలు

మిగతా 2లో

# నిండుకుండలా నాగార్జున సాగర్

పోటెత్తుతున్న వరద..

573.90కు చేరిన నీటిమట్టం

రేపు గేట్లు ఎత్తనున్న అధికారులు

2



నల్గొండలోని నాగార్జున సాగర్ డ్యామ్‌కు వరద పోటెత్తుతున్నది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ఇంకా కొనసాగుతుం డడంతో డ్యామ్ నిండుకుండలా మారుతున్నది. ప్రస్తుతం డ్యామ్ శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 5లక్షల క్యూసెక్కులకుపైగా వరద వస్తున్నది.

## నాలుగో సిటీ పేరుతో

# 'రియల్' దందా

ధరణిపై విచారణ చేసే దమ్ము ఉందా?

బీఆర్ఎస్‌కు పట్టిన గతే...కాంగ్రెస్‌కు

కేంద్ర మంత్రి బండి సంజయ్



2

అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### మాధవీలత ఎక్కడా....

కూడా వివాదాలకు దారి తీశాయి. కట్టు, బొట్టు, ఆహార్యంతో ఆమె అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. హైదరాబాద్ నగరంలో ప్రముఖ ఆసుపత్రికి యజమాని కావడంతో పాటు ఆమె చేసిన సేవా కార్యక్రమాలను కూడా బీజేపీ అగ్రనేతలను ఆకట్టుకునేలా చేశాయంటారు. చివరకు ప్రధాని మోదీ కూడా మాధవీలతను ట్విట్టర్ లో ప్రశంసించారంటే ఆమె అతి తక్కువ సమయంలో మోదీ దృష్టిలో పడటంతో పూర్తిగా సక్సెస్ అయ్యారనే చెప్పాలి. ఎన్నికల సందర్భంగా మాధవీలతపై కేసులు కూడా నమోదయ్యాయి. అయితే ఎన్నికలు పూర్తయ్యాయి. ఇప్పటి వరకూ మాధవీలత జాడలేదు. ఎక్కడా ఆమె వాయిస్ వినిపించడం లేదు. ఓటమి బాధ నుంచి తేరుకోలేదా? అంటే అది గెలిచేటంత సులువైన సీటు కాదని ఆమెకు తెలియంది కాదు. దొంగఓట్లతో తన ప్రత్యర్థి గెలిచారని ఫలితాలు వచ్చిన తర్వాత ఆమె ఆరోపించినప్పటికీ తర్వాత మాధవీలత పార్టీ కార్యక్రమాలకు పూర్తిగా దూరమయినట్లే కనిపిస్తుంది. ఒక్కసారి సీటు వచ్చి గెలుస్తామని ఎలా అనుకున్నారన్న ప్రశ్న బీజేపీ నేతల నుంచి వినిపిస్తుంది. పార్టీలో కష్టపడే వారికే గుర్తింపు ఉంటుందని, ఇలా వచ్చి అలా వెళ్లే వారు రాజకీయంగా తాత్కాలిక ప్రయోజనాలు మాత్రమే పొందుతారని, అందులో మాధవీలత ఒకరని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

### 2029లోనూ మాదే అధికారం:

ఢిల్లీ: ఇప్పుడే కాదు 2029లో కూడా కేంద్రంలో అధికారం ఎన్‌డిఎదే అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఈ విషయాన్ని రాసిపెట్టుకోవాలని, 2029లో కేంద్రంలో ఉండేది బిజెపి సారధ్యపు కూటమి ప్రభుత్వమే అన్నారు. స్థానికంగా మణిమజ్రా నిరంతర నీటి సరఫరా పథకానికి ఆదివారం ఆయన ప్రారంభోత్సవం జరిపారు. ఆ తరువాత విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వ బలం లేదని, ఎప్పుడైనా కేంద్రంలోనిసర్కారు కూలుతుందని ఇండియా కూటమి నేతలు చెప్పడాన్ని అమిత్ షా తిప్పికొట్టారు. ఈ పర్యాయం తుదివరకూ ఉండటమే కాకుండా , తరువాతి ఎన్నికల్లో కూడా తమదే గెలుపు అని అమిత్ షా స్పష్టం చేశారు. విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోవచ్చు. అయితే దీనిని తాము పట్టించుకునేది లేదని, కేంద్రంలో తిరిగి నెలకొనేది తమ ప్రభుత్వమే , ప్రధానిగా తిరిగి వచ్చేది మోడీనే అని కేంద్రంలో నెంబరు టూగా చలామణిలో ఉన్న అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు ఈసారి కొద్దిగా ఎక్కువ సీట్లు రాగానే తమకు తాము ఎన్నికల్లో గెలిచామనే భ్రమలో పడ్డారని షా తెలిపారు. మొత్తం ఇండియా కూటమికి దక్కిన సీట్ల కన్నా బిజెపికి ఎక్కువ స్థానాలు వచ్చాయని , దేశంలో అనిశ్చితతను సృష్టించే యత్నాల్లో భాగంగానే ప్రతిపక్షాలు ఈ విధంగా తప్పుడు మాటలకు దిగుతారని విమర్శించారు.

### నాలుగో సిటీ పేరుతో 'రియల్' దందా:

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం భూదోపిడీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ధరణి, భూముల అన్యాక్రాంతంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధరణిపై విచారణ చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని నిలదీశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడలో బోనాల ఉత్సవాలకు బండి సంజయ్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగో సిటీ పేరుతో కాంగ్రెస్ నాయకులు భూదందాలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, బిఆర్‌ఎస్ పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని బండి విమర్శలు గుప్పించారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు ముందుగానే వేల ఎకరాలును తమ చేతుల్లోకి తీసుకున్నారని, ఆ ప్రాంతంలో నాలుగో సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందాలు చేయాలని చూస్తున్నారని బండి ధ్వజమెత్తారు. మహేశ్వరంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడికి భూసేకరణ బాధ్యతలు అప్పజెప్పారని ఆరోపణలు చేశారు. నాలుగో సిటీ పేరుతో కాంగ్రెస్ నాయకులు వేల కోట్లు సంపాదించాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. బిఆర్‌ఎస్ వాళ్లు ధరణితో మోసం చేస్తే కాంగ్రెస్ తీసుకొచ్చిన భూమాత భూమేతగా మారుతుందని ఎద్దేవా చేశారు. బిఆర్ ఎస్ వాళ్లు గుడిని మింగితే గుడి లింగాన్ని మింగేటోళ్లు కాంగ్రెసోళ్లు అని చురకలంటించారు.

## కొత్త రేషన్ కార్డులు....

ఉపసంహరించుకున్నారు. ఇలా ప్రతీ ప్రభుత్వ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి అయిన నేపథ్యంలో రాష్ట్రంలోని పేదలు కొత్త రేషన్‌కార్డుల జారీ కోసం ఎదురుచు చూస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చింది.తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల జారీపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు చేస్తోంది. అభయహస్తం ద్వారా స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయితే మధ్యలో లోక్‌సభ ఎన్నికలు రావడం, తర్వాత రుణమాఫీ కసరత్తు నేపథ్యంలో రేషకార్డుల జారీ విషయంలో జాప్యం జరిగింది. అయితే ఈ విషయంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో అర్హులందరికీ త్వరలోనే రేషన్‌కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. ఈమేరకు ఆగస్టు 1వ తేదీన నిర్వహించే కేబినెట్ సమావేశంలో రేషన్ కార్డుల జారీకి సంబంధించి విధి విధానాలు ఖరారు చేస్తామని తెలిపారు.అర్హులందరికీ రేషన్‌కార్డులు జారీ చేసిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తెల్ల రేషన్‌కార్డు ఉన్న అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ఆ బియ్యం రీసైక్లింగ్ అవుతున్నాయని, పొరుగు రాష్ట్రాలకు, లిక్కర ఫ్యాక్టరీలకు తరలిపోతున్నాయని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ చేస్తే అందరూ తీసుకోవడంతోపాటు తింటారని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఇక రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పేదలందరికీ ఆరోగ్యశ్రీకార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈమేరకు ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల్లో నిర్వహించే కేబినెట్ భేటీలో దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు వేర్వేరుగా జారీ చేస్తామని తెలిపారు. మార్గదర్శకాలు జారీ అయిన వెంటనే ప్రక్రియ ప్రారంభిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి త్వరలోనే ఈ పంపిణీ ప్రక్రియను మొదలు పెట్టనున్నట్టు తెలిపారు,

# ఎట్టి పరిస్థితుల్లో థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి జరగాలి

హైదరాబాద్: వచ్చే ఏడాది మార్చి కల్లా ఎట్టి పరిస్థితిలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగాల్సిందేనని, అందుకు ఏర్పాట్లు చేసుకోవాలని జెన్‌కో అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. సచివాలయంలో జెన్‌కో ఉన్నతాధికారులతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి యూనిట్ అక్టోబర్ 30.. ఐదో యూనిట్‌ను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్లాంట్‌లో పనిచేసే కొద్దిమంది అధికారులు, సిబ్బంది జ్వరాలతో బాధపడుతున్నారని.. ఫలితంగా పనుల్లో కొంత జాప్యం జరుగుతున్నట్లు సమావేశంలో అధికారులు వివరించారు. సిబ్బంది సంక్షేమమే ప్రధానమని.. వెంటనే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని.. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు, కార్మికుల భద్రతకు ఎన్ని నిధులు ఖర్చు చేసేందుకైనా వెనుకాడొద్దని సూచించారు. అధికారులు, కార్మికులు స్థానికంగా నివసించేందుకు వెంటనే క్వార్టర్ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని ఆదేశించారు. స్థానికంగా నివసించేందుకు ఇబ్బందులు ఉన్నందున క్వార్టర్లు నిర్మించే వరకు మిర్యాలగూడ, దామరచర్ల నుంచి సిబ్బందిని తరలించేందుకు ప్రత్యేక బస్సులు అధికారులు సిబ్బందికి ఏర్పాటు చేయాలని చెప్పారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నుంచి బూడిద తరలింపునకు తాళ్ల వీరప్పగూడెం, దామరచర్లకు నాలుగు వరుసల బైపాస్ రోడ్డు నిర్మాణం ప్రగతిపై వారంలోగా తనకు నివేదిక సమర్పించాలన్నారు. త్వరలో ప్లాంట్‌ను సందర్శించి..

అధికారులు, సిబ్బందితో భేటీ అవుతానని తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి రోనాల్డ్ రాస్, జెన్‌కో డైరెక్టర్లు అజయ్, సచ్చిదానందం, వైటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ సమ్మయ్య, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాస్, డిప్యూటీ స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్, ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి పాల్గొన్నారు

### బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధం

హైదరాబాద్, ఆగస్టు 4 తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదివారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్నప్రసాదం, వసతి, దర్శనం, లడ్డూ నిల్వలు, ఇంజినీరింగ్ పనులు, వాహనాల ఫిట్‌నెస్, కళాబృందాలు, ఉద్యానశాఖ, రవాణా, కల్యాణకట్ట, గోశాల, శ్రీవారి సేవకులు, టీటీడీ విజిలెన్స్ విభాగం భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. అక్టోబర్ 4న ధ్వజారోహణంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 8న శ్రీవారి గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం ఉంటుంది. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలను రద్దు చేసింది. కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

**వృద్ధుల దర్శనంపై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు : టీటీడీ**

వృద్ధుల దర్శనంపై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది. రోజూ వెయ్యి మంది వృద్ధులు, దివ్యాంగులకు దర్శనం కల్పిస్తున్నామని తెలిపింది. మూడు నెలల ముందే ప్రతి నెలా 23న ఆన్‌లైన్ కోటా విడుదల చేస్తున్నామని పేర్కొంది. తిరుమల నంబి ఆలయానికి ఆనుకుని ఉన్న సీనియర్ సిటిజన్/పీహెచ్‌సీ లైన్ ద్వారా రోజూ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారని వెల్లడించింది. భక్తులు టీటీడీ వెబ్‌సైట్‌ను మాత్రమే సంప్రదించాలని సూచించింది.

## నిండుకుండలా సాగర్

నల్గొండ: నల్గొండలోని నాగార్జున సాగర్ డ్యామ్‌కు వరద పోటెత్తుతున్నది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ఇంకా కొనసాగుతుండడంతో డ్యామ్ నిండుకుండలా మారుతున్నది. ప్రస్తుతం డ్యామ్ శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 5లక్షల క్యూసెక్కులకుపైగా వరద వస్తున్నది. సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 312.505 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 266.358 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 573.90కు చేరింది. వరద కొనసాగుతుండడంతో ఉదయం వరకు డ్యామ్ పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ఉదయం 8 గంటల వరకు గేట్లు ఎత్తనున్నట్లు అధికారులు తెలిపారు. దాదాపు 2లక్షల క్యూసెక్కులను దిగువకు వదలనున్నారు. ముందుగా కొంత మేర క్రస్ట్ గేట్లు పైకి ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయనున్నారు.

## సీఎం రేవంత్ ప్రైవేటు స్కూల్స్ ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి :

**మాజీ ఎంపీ వినోద్ డిమాండ్**

హైదరాబాద్: ప్రైవేటు స్కూల్స్ ఉపాధ్యాయులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమ్మేళనంలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ పదో తరగతి ఫెయిల్ అయిన వారు ఉపాధ్యాయులు ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని.. విద్యాహక్కు చట్టం కింద శిక్షణ ఉపాధ్యాయులు ఉండాలన్నారు. చాలా స్కూల్స్‌లో శిక్షణ ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. సీఎం రేవంత్ ఎక్కడికి వెళ్లినా అక్కడ ఉన్నవారందరినీ మునగ చెట్టు ఎక్కిస్తారంటూ సెటైర్లు వేశారు.

పోటీ ప్రపంచంలో చాలామంది తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారని తెలిపారు. సీఎం రేవంత్ సైతం తన మనవలు, మనువరాళ్లను ప్రైవేటు స్కూల్స్‌కే పంపే పరిస్థితి ఉంటుందన్నారు. తాను ప్రభుత్వ, ప్రైవేటు టీచర్స్‌ను వేరుగా చూడడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల మెప్పు కోసం ప్రైవేటురంగం ఉపాధ్యాయులను కించపరిచేలా సీఎం వ్యాఖ్యలు చేశానన్నారు. ప్రభుత్వ మెప్పు కోసం ప్రైవేట్? రంగంలో ఉన్న ఉపాధ్యాయ మిత్రులను కించపరిచే విధంగా సీఎం రేవంత్? రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులే కాకుండా.. కేజీ టూ పీజీ వరకు అన్ని విద్యాసంస్థల్లో పని చేసే బోధన, బోధనేతర సిబ్బంది కోసం ఓ చట్టాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. 2009 ఆగస్టులో విద్యాహక్కు చట్టం వచ్చిందని గుర్తు చేశారు.రాజ్యాంగ సవరణ ద్వారా విద్య ప్రాథమిక హక్కుగా మారిందని పేర్కొన్నారు. ప్రవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి మొత్తం 50లక్షల మంది విద్యార్థులు ఉంటే.. అందులో ప్రైవేటులోనే 51శాతం ఉన్నారన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 2 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటుబడులకు వెళ్లారన్న ఆయన.. ఈ విషయంలో సీఎం దృష్టి పెట్టాలని సూచించారు. త్వరలోనే లక్ష మంది ప్రైవేట్ ఉపాధ్యాయులతో సభ పెట్టి సంరక్షణ చట్టం కోసం బీఆర్‌ఎస్ తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. గతంలో మాజీ స్పీకర్ జీ నారాయణరావు చొరవతో న్యాయవాదులకు సంక్షేమ చట్టం వచ్చిందని తెలిపారు. అది అన్ని రాష్ట్రాల్లో అమలవుతోందన్న ఆయన.. ప్రైవేటు ఉపాధ్యాయులకు సైతం సంరక్షణ చట్టం రావాల్సిందేన్నారు.

అక్షర విజేత

# గువకు లక్షల క్యూసెక్కుల నీళ్లు మాకు కన్నీళ్లా?

**బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**

**అక్షర విజేత గద్వాల** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల బీజేపీ అధ్యక్షులు సంఘాల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో తుమ్మిళ్ల లిఫ్ట్ పరిశీలన అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ...గత టిఆర్ఎస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తుమ్మిల్ల ఎత్తిపోతల పథకాన్ని 783 కోట్ల రూపాయలతో పనులు మొదలుపెట్టి మొదట ఫేస్ 1 పనులు మాత్రమే చేసి, అది కూడా అడపా దడప పనులతో ఆర్డీయస్ కాల్వకు నీళ్లు ఎత్తిపోసి ఈ ప్రాంతంలోని రైతులను మోసం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం, ఫేస్ 2 లో మల్లమ్మ కుంట, జులేకల్, ఓల్లూరు రిజర్వాలను నిర్వహిస్తామని, త్వరలో భూమి పూజ కూడా చేస్తామని ప్రగల్బాలు పలికిన ఓ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్ ఎస్ సి చెల్లా వెంకటరామిరెడ్డి గారు ఏం ఎల్ ఏ గా విజయుడుని గెలిపిస్తే తుమ్మిళ్ల పూర్తి చేస్తానని నమ్మించి ఓట్లు దండుకొని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి ఉంటే చల్ల మాటలు నమ్మి వాళ్ల అభ్యర్థిని గెలిపిస్తే ఇప్పుడు ఏం ఎల్ సి ఏమి చేస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా ఆ నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం మెడలు వంచి తుమ్మిల్ల, ఆర్డీయస్ సాధించామని ప్రగల్బాలు పలికిన సంపత్ కుమార్ మీరు గత పది రోజుల క్రితం సింధనూర్ దగ్గర ఆర్డిఎస్ రెగ్యులేటర్ ను తిప్పి తెలంగాణ ప్రాంతానికి నీటిని విడుదల చేస్తే ఆ నీళ్లు డిస్ట్రిబ్యూటర్ 22, 23, 24 వరకు కూడా రానీ పరిస్థితి మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో దాకరించింది మీరు మల్లమ్మ కుంట రిజర్వాయర్ పనులు ప్రారంభించడానికి జి ఓ ను తీసుకు వస్తా అని చెప్పడం ఒట్టి బూటకమే, మీరా?మీ పార్టీ గురించి, రైతుల గురించి గొప్పలు చెప్పుకోవడానికి మాత్రమే అని ఈ సందర్భంగా నేను రైతులకు తెలియజేస్తున్నాను. మాది రైతు సంక్షేమ పార్టీలు అని గత టిఆర్ఎస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొచ్చాయి. కానీ ఇక్కడ పంటలు ఎండిపోతున్నాయి. ఈ ప్రాంత రైతులు వర్షాల కోసం, నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఆర్డీయస్ వర ప్రదాయిని అన్నారు. తుమ్మిల్ల సహకారం అవుతుంది అన్నారు. కానీ ఈ దాగా కోరు టి ఆర్ ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాల పరిపాలనలో రైతుల పాలిట శాపాలుగా మార్చారు. చివరి ఆయకట్టువరకు (%ఐ%40) నీళ్లు ఇస్తాము అలంపూర్ ప్రాంతాన్ని మరో కోనసీమగా తీర్చిదిద్దుతామని చెప్పి డబ్బులు లేవు అని టిఆర్ఎస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి అరకోర బస్సులతో మహిళలకు ఉచిత ప్రయాణం పెట్టింది. మరి ఈరోజు రైతులకు రుణమాఫీ అని చెప్పి, రుణమాఫీలో అంతా మాయే చేసింది. డబ్బులు ఇంకా చాలామందికి అకౌంట్ లలో పడలేదు, రైతుల తిడతారేమోనని అమెరికా వెళ్లి దాక్కున్నాడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ ప్రాంత రైతులు, ప్రజలు కలిసి రెండు పార్టీలకు బుద్ధి చెప్తారు అనడంలో సందేహం లేదు... ఆర్డీయస్ ఆయకట్టు కింద 87500 ఎకరాలకు ఆర్డీఎస్ ద్వారా 15.9 టీఎంసీల నీళ్లు అవసరం ఉంటే, మరి ఈ రోజు, ఆ రోజు ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా కేవలం 4 టీఎంసీల నీళ్లు కూడా రాని పరిస్థితి ఆర్డీఎస్ కు ఉంది.



లిడిస్ట్రిబ్యూటరీ 20, 21, 22, 23, 24, 25 ల కింద ఉన్న రైతులు వరి, మొక్కజొన్న, పత్తి, కంది, వేరుశనగ, కొర్రలు, సద్దలు తదితర పంటలు వేల ఎకరాల లో సాగు చేస్తున్నారు వర్షాలు లేక లిపంటలు ఎండిపోతున్న పరిస్థితులు మనకు కనపడుతున్నాయి. ఎక్కడండి ఆర్డీయస్ వరప్రదాయని, ఎక్కడ ఉందండి రైతు సంక్షేమం, తుమ్మిళ్ల రైతులకు సకారం అవుతుంది అంటే అది రైతులకు కేవలం శాపంగా మారింది. ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం వారి స్వార్థం కోసం ఫేస్ 1 పనులను మాత్రమే పూర్తి చేసి ఈ ప్రాంత రైతులను, ప్రజలను వాడుకొని మోసం చేసింది అనడంలో ఎలాంటి సందేహం లేదు, ఫేస్ 2 లోని మల్లమ్మ కుంట, జులేకల్, వల్లూరు రిజర్వాయర్ల పనులు ప్రారంభిస్తామని, త్వరలో భూమి పూజ చేస్తామని చెప్పి చివరికి డబ్బులు లేవని చేతులెత్తేసిన పాపం ఆ పార్టీ కే మిగిలింది. ఇక సంపత్ కుమార్ అలంపూర్ చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇస్తామంటున్నాడు. ఏడికెల్లి ఇస్తాడు, ఎక్కడి నుండి పారిస్తాడు, లిపక్కనే ఉన్న సుంకేసుల బ్యారేజ్ నుంచి లక్షకుల క్యూసెక్కుల నీరు, వందల టిఎంసిల నీరు దిగువన ఉన్న శ్రీశైలం బ్యారేజీకి వదిలి పెడుతుంటే చివరి ఆయు కట్టుకు నీళ్లు ఎలా ఇస్తాడు ఎలా పారిస్తాడు. తుమ్మిల్ల ఎత్తిపోతల పథకం రైతులకు సాకారం అవుతుంది. 50,000 వేల ఎకరాలకు నీరు పారిస్తా అనడం చాలా విడ్డూరంగా ఉంది సంపత్ కుమార్. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి అన్నారు పెద్దలు.. ఈ రోజు మల్లమ్మ కుంట రిజర్వాయర్ పనులు పూర్త అయి ఉంటే ఈ ఈ రిజర్వాయర్ ను పూర్తిస్థాయిలో నీళ్ళు స్టోరేజీ చేసుకునే అవకాశం మనకు ఉండేది. ఈ అవకాశం మనకు లేకుండా, ఈ దగా కోరు పార్టీలు కమిషన్ల కోసం కక్కుర్తి పడి రైతుల బాధలు పట్టించుకోవడం లేదు, త్వరలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ , టీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పే సమయం దగ్గర్లో ఉందని అన్నారు...లిఫ్ట్ దగ్గరకు వెళ్లి ఆందోళన చేస్తే ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం రోజు తప్పకుండా నీళ్లు ఇస్తాను అన్నారు అప్పుడు ఆందోళన విరమించడం జరిగింద ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ కాండేట్ రాజగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, రంజిత్ పటేల్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేశ్వరెడ్డి, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, మురళీకృష్ణ, పిడుగు వెంకటేష్, నరసింహులు జిల్లా నాయకులు భీమ్సేన్ రావు, లక్ష్మణ్ గౌడ్ గుర్నాథ్ రెడ్డి, ఈసీ ఆంజనేయులు, శశి కుమార్, జిఎం రాము, కొంకతి రాము, గోవిందరాజులు, తిరుమలేష్, బసోజి అంజి, వినోద్, కళ్యాణ్, మద్దిలేటి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో ప్రపంచస్థాయి పర్యాటక ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి

## వాటిని జాతీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం

**క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రణాళికలు రూపొందిస్తాం**

**ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో నిర్లక్ష్యం వహించింది: మంత్రి జూపల్లి కృష్ణారావు**

**అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:** టూరిజం స్టడీ టూర్ లో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో.. పర్యాటక శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేల బృందం సరళా సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ%ొ% తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉందని తెలిపారు. ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ గడచిన పది సంవత్సరాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఉమ్మడి పాలమూరులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పర్యాటకులను ఆకర్షించడం, పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యంలోకి తీసుకురావడం, మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, తదితర అంశాలపై అధ్యాయనం చేస్తున్నామని వివరించారు. ఆసియా ఖండంలోనే రెండవదైన ఆటోమెటిక్ సైఫాన్ సిస్టం కలిగిన సరళా సాగర్ తో పాటు కోయిల్ సాగర్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా కురుమూర్తి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.బి



ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, వాకిటి శ్రీహరి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, మేఘరెడ్డి, అనిరుధ్ రెడ్డి, సిఎంఎస %జఔజ% మెంబర్ చల్లా వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు..

# రోడ్డు మరమ్మతులు చేపట్టండి

**అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల**

**అక్షర విజేత దమ్మపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ టు పరిశీలన కు వచ్చిన మంత్రి తుమ్మల దృష్టికి పాల్వంచ లోని దమ్మపేట సెంటర్ నుండి కుంటి నాగుల గూడెం వరకు ప్రధాన రహదారి గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని.



మీడియా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళగా, చరవాణిలో ఆర్ అండ్ బి అధికారితో మాట్లాడి త్వరితగతిన మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,

# కలయిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, మధిర** ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల బాల కోటేశ్వరరావు మరియు క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం వాకింగ్లో పలగాని వెంచర్లో ఘనంగా నిర్వహించారు, క్లబ్ సభ్యులందరూ ఒక్కొక్కరిగా వారి యొక్క బెస్ట్ ఫ్రెండ్ గురించి గతంలో జరిగిన తీపి జ్ఞాపకాలను క్లబ్ సభ్యులందరికీ తెలియజేశారు, ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు, ప్రతి ఒక్కరికి తన బెస్ట్ ఫ్రెండ్ తో దిగిన ఫోటో ఫ్రేమ్ మరియు స్వీట్ బాక్స్ గిఫ్ట్ గా ఇచ్చారు... ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు

# జమ్ములమ్మను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు**

**అక్షర విజేత గద్వాల** జోగులాంబ గద్వాల జిల్లా అమావాస్య సందర్భంగా జమ్మిచెడు జమ్ములమ్మ దేవతను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు.జమ్ములమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులకు ఆలయ ఈవో పురేందర్ కుమార్ మరియు ఆలయ మాజీ చైర్మన్ సతీష్ దంపతులు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



అక్షర విజేత

## భగవద్గీత శ్లోకాలను పిల్లలకు పలికిస్తున్న ఉపాధ్యాయులు

అక్షర విజేత గద్వాల జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్



మండలం ఎల్కూరు గ్రామంలో భగవద్గీత ను పరిచయం చేసి భగవద్గీతలో ఉన్నటువంటి శ్లోకాలను నేర్పిస్తున్నారు కె.వి.ఆర్ ప్రైవేట్ పాఠశాలలో రాఘవేంద్ర ప్రైవేట్ పాఠశాలలో పిల్లలకు భగవద్గీతను భావంను వివరిస్తూ భగవద్గీతలోని శ్లోకాలను నేర్పిస్తూ ప్రతి సంవత్సరం భగవద్గీతలోని 10 నుండి 20 శ్లోకములో నేర్పిస్తూ వాళ్లకు దేవుని జ్ఞానాన్ని దగ్గర చేస్తూ మన ఇందు సాంప్రదాయం ప్రకారం భగవద్గీత అంటే కూడా తెలియని ఈ రోజుల్లో ఏలూరు గ్రామంలో ఒక ప్రైవేట్ పాఠశాలలో భగవద్గీత శ్లోకాలను నేర్పిస్తున్నారు అంటే అది ఎంత గొప్ప విషయం అని అందుకోసం మేము ఈ విధంగా భగవద్గీతను పిల్లలకు ఇప్పటినుంచి అలవాటు కావాలని శ్లోకాలను నేర్పిస్తూ భావముని చదివిస్తూ వివరిస్తూ చెప్పడమైనది.

## ఎల్ఓసి అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అక్షర విజేత అలంపూర్అలంపూర్ మండల పరిధిలోని క్యాతూర్ గ్రామానికి చెందిన నరేంద్ర గారి ఆపరేషన్ కొరకు ?6,00,000 లక్షలు రూపాయలు ఎల్ఓసి కాపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, కోదండరామిరెడ్డి,దేవా,తదితరులు ఉన్నారు

## జన్మదిన వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్




అక్షర విజేత,నారాయణఖేడ్ నారాయణఖేడ్ మున్సిపల్ లో గాల జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ ఆధ్వర్యంలో 6 రిపోటర్ పరమేశ్వర్ గారి జన్మదిన సందర్భంగా కేక్ కాట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో రామందిరం చైర్మన్ హనుమడ్లు షెట్,కౌన్సిలర్ వివేకానంద మహేందర్,నారాయణ రెడ్డి,మనోజ్ పటేల్,పురంజాన్, బక్షిరాం నాయక్,రషీద్,ప్రశాంత్, మూధ శ్రీను, భూపాల్,ప్రేమ్ షింగ్, ప్రకాష్, సంగమేష్, కృష్ణ, నందు,అనిల్ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యం, ఔషధ మొక్కల పంపిణీ ఉత్సవం

అక్షర విజేత సిద్దిపేటమూలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఔషధ మొక్కల పంపిణీ చేశారు. సంస్థ బాద్యులు తోట అశోక్ మాట్లాడుతూ వృక్షాలను రక్షించడం, యోగాను జీవితంలో భాగం చేసుకోవడం వల్లనే సంపూర్ణ ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని అన్నారు. సిద్దిపేటలోని శ్రీనివాస ధ్యాన మందిరంలో ఆదివారం మూలిక మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధిప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి (5) రోజుల వరకు జిల్లాలో క్షేత్రస్థాయిలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ పథకంలో భాగంగా నేటి నుండి ఐదు రోజులు పాటు గ్రామాలలో స్వచ్ఛతనం పచ్చదనం పెంపొందించడం కోసం గ్రామ స్థాయి అధికారుల బృందం ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. కొంతమంది జిల్లాస్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారులుగా నియమించ బడినందున అందుబాటులో ఉండరు. ప్రజల సౌకర్యార్థం ఈ సోమవారం ఆగస్టు -5, నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు, కావున జిల్లాలోని ప్రజలు ప్రజావాణి కార్యక్రమం దరఖాస్తులతో ఈ సోమవారం కలెక్టర్ కార్యాలయమునకు రావద్దని ఆయన కోరారు.



## కాంగ్రెస్ పార్టీ ఎస్ స్పి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడుగా పుట్ల యేసు నియామకం

అక్షర విజేత సిద్దిపేటకాంగ్రెస్ పార్టీ ఎస్ స్పి విభాగంలో జిల్లా ఉపాధ్యక్షుడుగా సిద్ధిపేట పట్టణా ,అంబెద్కర్ నగర్ కు చెందిన పుట్ల యేసు నియామకం అయ్యారు. ఈ నియామకపత్రాన్ని ఎస్సి విభాగం జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ జారీచేశారు .అనంతరం డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్బంగా అయన మాట్లాడుతు పార్టీలో కష్టపడ్డా ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని ,అందరు కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు .ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన యేసు మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ,సీనియర్ నాయకులూ దాస అంజయ్య ,మార్క సతీష్ ,సాకి ఆనంద్ ,శ్రీనివాస్ రెడ్డి ,కొలిమి బిక్షపతి ,ముద్దం లక్ష్మి లకు కృతజ్ఞతలు తెలియజేసారు.



## ముస్తఫాను ఓదార్చిన మంత్రి పొంగులేటి

అక్షర విజేత ఖమ్మం టౌన్ :- కాంగ్రెస్ జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ ముస్తఫా తండ్రి ఘని అనారోగ్యంతో ఆదివారం ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందగా.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముస్తఫా ను ఓదార్చారు. హాస్పిటల్ కు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముస్తఫా, ఆయన సతీమణి, కార్పొరేటర్ రఫీదా బేగం కు మంత్రి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వెంట క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, నాయకులు మిక్కిలినేని నరేంద్ర, మియా భాయ్, యువజన నాయకులు ఉత్తేజ్ నాయక్ పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

అక్షర విజేత ఎర్రుపాలెం:మండుతున్న సూర్యుడు ఏబిసిడి వర్గీకరణ కృషివలుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొబ్బిలపాటి నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బిఎస్ఆర్ మాట్లాడుతూ పట్టు విడవని విక్రమార్కుడిలా 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి నాయకత్వం వహించి నేడు జాతి యావత్తు పండుగ జరుపుకునే ఘన కీర్తిని కల్పించిన మాదిగల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ అని కీర్తించారు. ఈ తరుణంలో ముఖ్య పాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ప్రోత్సాహం జాతీఎన్నటికీ మరవదన్నారు. ఆకలి కేకలు అవమానాలను లెక్క చేయక తమ కర్తవ్యాన్ని నిర్విరామంగా ఏ బి సి డి వర్గీకరణ కార్యరూపం దాల్చే వరకు మందకృష్ణ మాదిక్కు అండదండలగాఉన్న ఎంఆర్పిఎస్ నాయకులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, టిఆర్ఎస్ నాయకులు కోటా లోకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బలపాటి బాబురావు, మేకల రమేష్ ,టిఆర్ఎస్ నాయకులు గద్దల శ్రీనివాసరావు,కొత్తపల్లి ప్రశాంత్, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు సగ్గుర్తిశ్యామ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేకల వరయ్య మాదిగ,క్రిస్టఫర్ గట్టుగుండి కిషోర్,గద్దల వినోద్,కొత్తపల్లి వెంకటరత్నం, సిరిమల పుల్లయ్య,గద్దల సునీల్,గద్దల రమేష్ వివిధ పార్టీ నాయకులు పాల్గొని కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు



## కోర్బా ఎక్స్‌ప్రెస్ బోగీలకు మంటలు

హైదరాబాద్, ఆగస్టు 4 : విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో నిలిపి ఉంచిన కోర్బా-విశాఖ ఎక్స్‌ప్రెస్ రైల్‌లోని మూడు ఏసీ బోగీల్లో ఆదివారం మంటలు చెలరేగాయి. రైల్వే సిబ్బంది మంటలను అదుపుచేసేలోపే బీ-6, బీ-7, ఎం-1 బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. రైలులో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. రైలు ఉదయం 7 గంటలకు కోర్బా నుంచి విశాఖకు వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు.



అక్షర విజేత

## గుమ్మడవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

"స్నేహితుల దినోత్సవం" సందర్భంగా గుమ్మడవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 2001-2002 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు దాదాపు 40 మంది పాల్గొని తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉద్యోగ, వ్యాపార రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడ్డ విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంతో తమ పాఠశాలకు చేరుకొని గత స్మృతులను నెమరువేసుకున్నారు. ప్రత్యేకించి వారు తమకు విద్యాబుద్ధులు నేర్పి నేడు సమాజంలో ఉన్నత స్థానంలో నిలిచేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి కోట దామోదర్, ఏ మాత్రం ప్రాథమిక విద్య లేకుండా తోటమాలి నుండి ప్రపంచ ప్రఖ్యాత కార్డియాలజిస్ట్ గా మారిన డా హ్యామిల్టన్ నాకీ పై వ్యాసకర్త యేచన్ చంద్ర శేఖర్ రచించిన "మలుపు తిప్పిన ఎస్ సర్" అనే స్ఫూర్తివంతమైన ఆర్టికల్ గురించి ఈ సందర్భంగా సభికులకు క్లుప్తంగా వివరించారు. ఇది పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను కూడా ఎంతో సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఈ సందర్భంగా ఇతర పూర్వ విద్యార్థులు కూడా తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తయ్య సార్, శ్రీధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రకాష్ సార్, హనుమంత్ రావు, రాంచందర్ రావు ,అంజయ్య , కిరణ్, వెంకన్న గురువు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి కోట దామోదర్ అధ్యక్షత వహించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రుద్ర శ్రీనివాస్, రవి, రమేష్, యాకయ్య, సంధ్య, సైదమ్మ, సుహాసిని, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.



## జక్కంపూడి దంపతులకు మంత్రి పొంగులేటి నివాళి.

**అక్షర విజేత తల్లాడ:** ఇటీవల అనారోగ్యంతో సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి ప్రాణాలొదలగా అది తట్టుకోలేక ఆయన సతీమణి ప్రేమలత హఠాన్మరణం చెందిన విషయం ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బిల్లుపాడు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ఘన నివాళులర్పించారు. దంపతుల చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తూ తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. నారాయణపురం గ్రామంలో రెడ్డెం వీర నరసింహారెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటం వద్ద మంత్రి పొంగులేటి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మట్టా దయానంద్, తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, రాయల రాము, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, యేగ్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, జనార్దన్ రెడ్డి, తూము వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దంపతులు.

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్** జహీరాబాద్ నియోజకవర్గ లోనీ ఝరా సంగం మండల పరిధిలోని మాచానూరు గ్రామంలో గల ప్రసిద్ధ పురాతన రామలింగేశ్వర ఆలయంలో ఆషాడ మాసం చివరి ఆదివారం అమావాస్య పురస్కరించుకొని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డి దంపతులు ప్రత్యేక అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి.మాజీ ఎంపీపీ హనుమంతరావు పాటిల్. మను ర్ ఎంపీటీసీ సిద్ధారెడ్డి. దీపక్ రెడ్డి. మల్లన్న. అశోక్. తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్నికల కొరకు నోటిఫికేషన్ విడుదల

### ఆగష్టు 11 నుంచి నామినేషన్ల స్వీకరణ-18 న ఎన్నికలు.

### అదే రోజు సాయంత్రం ఫలితాలు ఎన్నికల అధికారి యు.వెంకటయ్య

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** తెలంగాణా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ ను ప్రకటించినట్లు ఎన్నికల అధికారి యు.వెంకటయ్య,సహాయ ఎన్నికల అధికారి ఎం.డి.సాబేర్ పేర్కొన్నారు.ఆదివారం ఖమ్మం నగరం లోని సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి జహంగీర్అలీ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ ను విడుదల చేసినట్లు తెలిపారు. ఈనెల (ఆగష్టు)11 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి నామినేషన్లు స్వీకరణ,అదే రోజు సాయంత్రం 5 గంటల లోపు విత్ డ్రా వుంటుందని,సాయంత్రం 5 గంటల తరువాత అధ్యక్ష పోటీలో ఉన్న వారికి గుర్తులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. 18 వ తేదీన ఆదివారం ఖమ్మం నగరం లోని సంఘం కార్యాలయం లో ఉదయం 9 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల లోపు ముగుస్తుందని,సాయంత్రం 4 గంటల లోపు ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.



ఈ ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ డ్రైవర్ల సంఘం లో వరుసగా మూడు సంవత్సరాల నుండి సభ్యత్వం పొంది ఉండాలని తెలిపారు.ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర సంఘం అధ్యక్షులు ఎం.డి జహంగీర్ అలీ,ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేశం హా జరు కానున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలు శాంతి యుతంగా నిర్వహించడానికి ప్రభుత్వ డ్రైవర్లు అందరూ సహకరించాలని కోరారు.ఎన్నికల నోటిఫికేషన్ సమావేశంలో బి.రామారావు గౌడ్,దాసరి వేణుగోపాల్,కె వెంకటేశ్వర్లు, ఎల్ గంగన్న, బాబురావు, బానోత్ హరి సింగ్,ఎస్ వి ప్రసాద్ ,జి.నాగరాజు, సిహెచ్ నరసింహరావు, జి. సుధాకర్ టి. వెంకటేశ్వర్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి వచ్చిన వారు వనమా శ్రీనివాసరావు భద్రాచలం,జి రాఘవులు, వి. నాగరాజు తదిరులు పాల్గొన్నారు

## నేలకొండపల్లి మండలం గువ్వల గూడెంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. పర్యటన

**అక్షర్ విజేత నేలకొండపల్లి**

.....విద్య వైద్యకి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేసింది..



....రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు 10 లక్షలు ఉచిత వైద్యం చేపట్టింది.......ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత పేదల,రైతుల పక్షపాతిగా ఉంది.....31 వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తుంది...ధరణి వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారుఆనాడు గొప్పలు చెప్పన ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ధరణి పై అబద్ధాలు చెపుతున్నారు..ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దరణిని ప్రక్షాళన చేస్తున్నామ్రాష్ట్రవ్యాప్తంగా అతి కొద్ది రోజుల్లో 4లక్షల 50 వేల ఇళ్లు కట్టబోతున్నాం..రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేదలకు అసైన్ భూములకు పట్టాలు ఇచ్చారు..గత ప్రభుత్వం తీసుకున్న భూములను పేదలకు పంచుతాం..ఏడు నెలలు పూర్తి కాకుండానే ఏం చేయలేదని ప్రతి పక్ష పార్టీ నాయకులు అంటున్నారు.. గత ప్రభుత్వ పాలన తోనే ఆత్మహత్యలు జరుగుతున్నాయికాంగ్రెస్ వచ్చింది కాబట్టే కరెంటు వచ్చింది,నీళ్లు వచ్చాయికాంగ్రెస్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారు...మంచి పరిపాలన కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం..ఆడబిడ్డలు,రైతన్నల మోములో ఆనందం చూడలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి వడ్డీ, రజక సంఘం వితరణ



**అక్షర విజేత, గోపాలపురం** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నాగుడెం గ్రామంలో సంభవించినఅగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన మహాలక్ష్మి ఇంటి పునర్నిర్మాణానికి పది వేలరూపాయలు ఇంటిలో కుటుంబంతో వుండి సర్వం కోల్పోయిన రాము కుటుంబానికి ఆరు వేల రూపాయలు వడ్డి రజక సంఘం వారు ఆర్ధిక సహాయం అందజేశారు.

## స్నేహితుని జ్ఞాపకార్థం ఆర్ధికసాయం

**అక్షర విజేత,పెబ్బేరు:** పెబ్బేరు మునిసిపాలిటీ పరిదిలో నలభై నాల్గవ నెంబర్ జాతీయ రహదారిపై ఈ నెల ఒకటవ తేదీన జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో చనిపోయిన మధు కుటుంబానికి వాలిబాల్ స్నేహితుల బృందం పదివేల రూపాయలను ఆర్ధిక సహాయం అందచేశారు. మధు లేని లోటు తీర్చలేనిదని,అతనితో ఉన్న బంధాన్ని,జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ స్నేహితులు కన్నీటి పర్వతమైయ్యారు.



అక్షర విజేత

## నిలిచిన రోడ్డు పనులను పరిశీలించిన బారాస నాయకులు

**అక్షర విజేత,పెబ్బేరు:**పెబ్బేరు నుండి వనపర్తి వెళ్లే రోడ్డు ను పెబ్బేరు పట్టణ బారాస అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా



పలువురు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో పెబ్బేరు నుండి వనపర్తి కి వెళ్లే రహదారిని దాదాపు డెబ్బైఐదు శాతం పనులు చేశారు. మిగిలిన ఇరవై ఐదుశాతం రోడ్డు పనిని ప్రస్తుత ప్రభుత్వం త్వరగా పూర్తిచేయాలని బారాస నాయకులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కర్ణశ్రీ సాయినాథ్,వైస్ చైర్మన్ కర్రెస్వామి,నాయకులు గోనెల సహదేవుడు, వల్లపు రెడ్డి శ్రీధర్ రెడ్డి, కాటమోని బస్వరాజ్ గౌడ్,మేకలఎల్లయ్య, గొడుగుశాంతన్న, చెలిమిల్ల రమేష్ గౌడ్, మాజీవార్డ్ మెంబర్ రాములు,సిద్ది వెంకటయ్య,శేఖరాచారి,తెలంగాణ ఉద్యమకారుడు వజగౌని వెంకటన్న గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి.



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:**బెజ్జూరు మండల కేంద్రంలో ఆదివారం దేవాంగ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంఘం గౌరవ అధ్యక్షులు బెనికి శ్యాంసుందర్, అధ్యక్షులు పొలాస శేఖర్, సభ్యులు నాగుల రవికుమార్, రాజమౌళి, బెగుడ చంద్రమౌళి, గోరంటల బాపు, చంద్రమౌళి, సాంబశివ్, మండిగ హేష్, పొలాస కేదారి, రాపెల్లి సమ్మన్న, బెనికి దామోదర్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షునిగా బిక్షపతి నాయక్

**అక్షర విజేత సిద్దిపేట**బీజేపీ గిరిజన మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా దూల్మిట్ట మండలానికి చెందిన ధారావత్ బిక్షపతి నాయక్ నియామకం అయ్యారు. ఆదివారం జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో నియామకం పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన బిక్షపతి నాయక్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతం, ఆదర్శాలకు పునరంకితమై నీతి నిజాయితీతో పనిచేస్తానని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానన్నారు.



# పోలీసుల నిర్లక్ష్యం

### భూకబ్జాదారుని ఆగడాలకు పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం

### చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న రైతు ఏలేటి వెంకటరెడ్డి

**అక్షర విజేత ఖమ్మం:-**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకాలో సన్నా, చిన్న కారు రైతు ఏలేటి వెంకటరెడ్డి(45), మాజీ మావోయిస్టు, భూకబ్జాదారుడు జాటోత్ వీరన్న ఆగడాలకు వెంకటరెడ్డి పొలం వద్దనే పురుగుల మందు తాగి చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు.



ఖమ్మం రూరల్ మండల పోలీసుల నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడు. వివరాల్లోకెళితే ౨-పాలేరు నియోజకవర్గం, ఖమ్మం రూరల్ మండలం, జాన్ పహాడ్ తండాకు చెందిన ఏలేటి వెంకట్ రెడ్డి తనకున్న మూడెకరాలలో భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో వెంకట్ రెడ్డి సోదరుడు భూపాల్ రెడ్డి భూమిని పలు వాయిదాల కింద డబ్బులు అంటూ అక్రమార్గంలో నిందితుడైన జాటోత్ వీరన్న భూమిని వశం చేసుకున్నాడు. ఆ భూమి సాగుకు అనుకూలంగా లేదని, పక్కనే ఉన్న వెంకట్ రెడ్డి భూమిని కబ్జా చేసి హద్దులు మార్చి ఈ భూమే కొనుగోలు చేసినన్నట్లుగా భయభ్రాంతులకు గురి చేస్తూ పలు దఫాలు దౌర్జన్యాలు దాడులకు పాల్పడిన ఘటనలలో రూరల్ పోలీస్ స్టేషన్ లో వీరన్న అతని తమ్ముడు ఉపేందర్, అల్లుడు జర్పల సురేష్, భార్య చిన్నిలపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. 2021లో ఇదే భూ వివాదంలో వీరన్న ఆగడాలకు వెంకట్ రెడ్డి సోదరుడు భూపాల్ రెడ్డి పురుగుల మందు తాగి మృతిచెందాడు. ఆ కేసులో ప్రధాన నిందితుడుగా వీరన్నపై కేసు నమోదైంది. ఇప్పటికే వీరన్నపై పది కేసులపైగా నమోదయి ఉన్నాయి. తమ్ముడు భూమిని కొనుగోలుచేసి అన్న భూమిని కబ్జాకు పాల్పడుతూ ట్రాక్టర్ సహాయంతో దౌర్జన్యంగా వరి సాగు చేస్తుండగా రైతు వెంకట్ రెడ్డి ఆపేందుకు ప్రయత్నం



చేసినా ఫలితం లేకుండా పోయింది. పలు దఫాలుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగంగ తిరగంగా పోలీసులు కేసు నమోదు చేసి కేసును నిర్లక్ష్యంగా నీరుగార్చారు. దీంతో మనస్థాపానికి గురైన రైతు వెంకటరెడ్డి ఆదివారం ఉదయం తన పొలం వద్దకు వెళ్లి చూడగా అప్పటికే నిందితుడైన వీరన్న, సోదరుడు ఉపేందర్ ట్రాక్టర్ తో పొలాన్ని దౌర్జన్యంగా దున్నుతున్న దృశ్యాన్ని చూసి తట్టుకోలేక ట్రాక్టర్ ను ఆపమని వేడుకున్న లెక్కచేయకుండా దున్నుతుంటే ఉపేందర్ ఆపు... ఉపేందర్ ఆపవా... అని తీవ్ర మనస్థాపానికి గురై పొలం వద్దే ఉన్న పురుగులు మందు తాగుతూ సెల్ఫ్ వీడియో తీశాడు. ఇది ఆలస్యంగా గమనించిన చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అపస్మారక స్థితిలో ఉన్న వెంకటరెడ్డిని హుటాహుటిన ఖమ్మంలోని శ్రీరక్ష సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వెంకటరెడ్డిని పరీక్షించిన వైద్యులు ఆరోగ్య పరిస్థితి తీవ్ర విషమంగా ఉందని తెలిపారు. భార్య పిల్లలు రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. పలు కేసుల్లో నిందుతుడిగా ఉన్న మాజీ నక్సలైట్ జాటోత్ వీరన్న పై చర్యలు తీసుకోకుండా ఖమ్మం రూరల్ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల తనకు న్యాయం జరగదేమోనని ఆందోళన చెంది ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. రైతు వెంకట్ రెడ్డికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ఖమ్మంలో నెల నెలా వెన్నెల ఏడవ వార్షికోత్సవ ఉత్సవాలుు

### హాజరుకానున్న మంత్రులు భట్టి, తుమ్మల ,పొంగులేటి

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** నగరంలో ఆగస్టు 9 ,10, 11 తేదీలలో నెల నెలా ...వెన్నెల ఏడవ వార్షికోత్సవ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు రిటైర్డ్ ఐఏఎస్ కేవీ రమణాచారి భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ సంచాలకులు మామిడి హరికృష్ణ వీరితోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు ,నాటక రంగ ప్రముఖులు, హాజరు కాబోతున్నారని నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్య కుమార్ మోటమర్రి జగన్మోహన్రావు డాక్టర్ నాగబత్తిని రవి డాక్టర్ వేల్పుల విజేత వేముల సదానంద్ నామ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు . ఈరోజు భక్త రామదాసు కళాక్షేత్రం నందు జరిగిన "ప్రెస్ మీట్" కార్యక్రమంలో వారు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ౨ ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి మాట్లాడుతూ అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సంస్కృతిక సంస్థ ఖమ్మం కళాపరిషత్ ప్రజానాట్యమండలి సంయుక్తంగా భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో నిర్వహిస్తున్నటువంటి నెల నెలా ...వెన్నెల దిగ్విజయంగా ఏడో వార్షికోత్సవం నిర్వహించుకోవడం సంతోషదాయకమని అన్నారు. ఈ కృషిలో భిన్న అభిప్రాయాలతో ఉండే మూడు సంస్థలు ఏకతాటి మీద 84 నెలలుగా అరమరికలు లేకుండా నిర్వహించడం అసమాన్య విషయమని అన్నారు. మా కృషిని అభినందిస్తూ మా వెన్నంటి నడుస్తున్న ఖమ్మం నగరపుర ప్రముఖులు, ప్రేక్షకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, నాటక రంగ ప్రముఖులు, నాటక సంస్థలు, కళాభిమానులు, కళాకారులు ముఖ్యంగా మీడియా మిత్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

రేపు జరగబోయే కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని కోరారు. ఆర్బ్ ప్రధాన కార్యదర్శి అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్ మాట్లాడుతూ నెలనెలా వెన్నెల కార్యక్రమం విజయవంతానికి సహకరిస్తున్న కృషి చేస్తున్న అందరికీ హృదయపూర్వక కళాభివందనాలు తెలియజేశారు. 9 ,10, 11న జరిగేటటువంటి ఆహ్వాన నాటిక పోటీలు ఖమ్మం ప్రేక్షకులను అలరింప చేస్తాయని ప్రతిరోజు సాయంత్రం ఐదు




గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని రోజు మూడు నాటికలు చొప్పున మూడు రోజులు తొమ్మిది నాటికల ప్రదర్శనలు ఉంటాయని వీటిని సకుటుంబ సపరివారంగా విచ్చేసి తిలకించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఖమ్మం కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేల్పుల విజేత మాట్లాడుతూ ఖమ్మం ప్రేక్షకులకు 84 నెలలుగా మా మూడు సంస్థలు జనరంజకమైన, సందేశాత్మకమైన ,సమాజ రుగ్మతలను రూపుమాపే ఇతిహాసాలతో ఉన్న నాటికలను ఎంపిక చేసి వాటిని ఖమ్మం ప్రేక్షకులకు అందిస్తున్నందుకు గర్వకారణంగా ఉందని రేపు జరగబోయే వార్షికోత్సవ ఆహ్వాన నాటిక పోటీలు కూడా అంతకంటే ఎక్కువ స్థాయిలో మన ఖమ్మం నగర ప్రేక్షకులను అలరింపజేస్తాయని అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో నిర్వాహకులు అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, వేముల సదానంద్, నామ లక్ష్మీనారాయణ, మారుతి కొండలరావు, చెరుకుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం

**యువత జీవితాల్లో చిరుదివ్వెలు వెలిగిద్దాయి**

**అక్షరాల తోవ సాహితీ సంస్థ కవి సమ్మేళనంలో కవుల ఉద్ఘాటన**

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** సమాజంలో వేళ్లూనుకపోయిన డ్రగ్స్ మహమ్మారిని తరిమేసి యువత జీవితాల్లో చిరుదివ్వెలు వెలిగించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసం ఉందని పలువురు కవులు తమ కవితల ద్వారా ఉద్ఘాటించారు. అక్షరాలతోవ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్‌లో ఆదివారం ఉదయం 'డ్రగ్స్ మత్తులో భారతం' అనే అంశంపై కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా హాజైరెన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సుంకరి రవ్నేష్ మాట్లాడుతూ నేడు సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రజలంతా కలిసి రావాలని కోరారు. సమాజంలో చైతన్యం తెచ్చేందుకు అక్షరాల తోవ సంస్థ ప్రయుత్నించడం అభినందనీయువున్నారు. కవి, గాయుకులు, హెచ్‌ఎం కన్నెగంటి వెంకటయ్య మాట్లాడుతూ డ్రగ్స్ భూతం నేడు విద్యార్థుల జీవితాలను చీకటి మయం చేస్తోందన్నారు. ఈ భూతానికి వ్యతిరేకంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలనుకోవడం శు భపరిణావుమని అక్షరాల తోవ సాహితీ సంస్థను అభినందించారు. కవి, ఉపాధ్యాయులు పొత్తూరి సీతారామారావు మాట్లాడుతూ చిత్తశుద్ధితో పని చేస్తే దేనిట్కనైనా సాధించగలుగుతామని అన్నారు. ఆ చిత్తశుద్ధి అక్షరాలతోవ నిర్వాహకులకు ఉందన్నారు. రిటైర్డ్ మున్సిపల్ ఆర్ఐ బి.సత్యనారాయణ, రిటైర్డ్ పోలీస్ సీత్లా నాయక్ తదితరులు మాట్లాడారు. చిన్నారి దాసరోజు సాయిరిత్విక్ మాట్లాడిన మాటలు అందరినీ ఆలోచింపచేశాయి. అనంతరం కవి సమ్మేళనం నిర్వహించారు. అంతా ముక్తకంఠంతో డ్రగ్స్ మహమ్మారిని తరివ్నేయాలని, అంతా ఒక్కటై నడుం బిగించాలని,



కలాన్ని దివ్వెలుగా మార్చి చీకటిని తరివ్నేయాలని, కత్తిలా మలచి గంజాయి గొంతును తెంపేయాలని కవులు తమ కవితల ద్వారా వినిపించారు. సుమారు 30 మంది కవితలు చదివారు. అందరి కవితలు మత్తు చిత్తును వదిలించే బాణంలా దూసుకుపోయాయి. రిక్కాబజార్ హైస్కూల్ విద్యార్థిని సంజన చదవిన కవిత అందరినీ ఆలోచింపచేసింది. రిటైర్డ్ హెచ్‌ఎం పెద్దపాక నాగభూషణం రాసి పాడిన పాట విద్యార్థులందరినీ ఆలోపించచేస్తుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. పాగి వెంకన్న, మోదుగు గోవింద్, నల్ల కృష్ణ పాడిన సందర్భోచిత పాటలు సభికులను అలరించాయి. కవి సమ్మేళనానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల కవులు కూడా హాజరై కవితలు చదివారు. కవులందరికీ ముఖ్య అతిథి సుంకరి రమేష్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, ఉపాధ్యాయులు సయ్యద్ షఫీ, వై.దేవయ్య, గాజుల భారతి, మద్దినేని జ్యోతి, పంజాల ఐలయ్య, కవి, రచయిత ఇబ్రహీం నిర్గుణ్, మిర్యాలగూడ నుండి వచ్చిన రాజుపేట రావుబ్రహ్మం, కొత్తపల్లి కృష్ణారావు, రెంటాల చిన్న హుస్సేన్, శోభనాద్రి, రేళ్ల శ్రీనివాస్, మందుల వీరభద్రం, సబ్బు నాగయ్య, రవి కొమ్ము, ఏ.నాగేశ్వరరావు, దారా శ్రీకాంత్, కన్నెగంటి వీరబ్రహ్మయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ దేవతల పండుగ

**గుర్రంగూడా బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని గుర్రంగూడా గ్రామంలో శ్రీ నల్లపోచమ్మ తల్లి, మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో కేంద్రం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు బిజెపి పార్లమెంటు విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాముల యాదవ్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండి సంజయ్, ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గుర్రంగూడా ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే హిందువులకు జరుగుతున్నటువంటి అన్యాయం గురించి బరాబర్ మాట్లాడుతామని హిందువుల పక్షాన ఎల్లప్పుడూ భారతీయ జనతా పార్టీ మాట్లాడుతుందని దాన్ని మతతత్వ పార్టీ అని అనుకుంటే వారి విజ్ఞతకే వదిలేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. గత ప్రభుత్వం ఎంఐఎంతో దోస్తాన్ చేసుకుంటూ కాలం గడిపిందని అందుకే ప్రజలు వారిని పక్కనపెట్టి కాంగ్రెస్ ను గద్దనెక్కిస్తే ఇప్పుడు కాంగ్రెస్ కూడా మళ్లీ ఎంఐఎం పార్టీతో చేతులు కలిపి మైనార్టీ వర్గానికి కొమ్ముకోస్తున్నారని అని అన్నారు. బిఆర్ఎస్ ధరణి పేరుతో 2 లక్షల కోట్ల కుంభకోణం చేశారని వారికి పోటీగా ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దానిపై విచారణ జరుపకుండా కొత్తగా భూమాత పేరుతో భారీ కుంభకోణం చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ భూమాత కాంగ్రెస్ పాలిట భూమేత అవుతుందని అన్నారు, ఏదేమైనా రాష్ట్ర అభివృద్ధి కోసం



కేంద్రం నుండి ఎన్ని నిధులు తీసుకురావాలో అన్ని నిధులు తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భూమాఫియా లీడర్లను ప్రోత్సహిస్తుందని దీనికి నిదర్శనం కొన్ని వందల ఎకరాలలో అక్రమంగా లేఅవుట్లు చేసిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు ఇచ్చి మళ్లీ అదే వ్యక్తికి నూతనంగా ఏర్పాటు కానున్నటువంటి స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ కి డైరెక్ట్ రోడ్డు కోసం భూసేకరణ చేయాల్సిన బాధ్యత కూడా తనకే అప్పగిస్తే ఇక్కడ ఉన్న రైతులకు మరియు నిరుద్యోగులకు అన్యాయం చేసిన వాళ్ళు అవుతారు తప్ప వాళ్ళకి మేలు చేసిన వారు కారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకూలి వెంకటరెడ్డి , స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి , దడిగ శంకర్, ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, రామిడి వీరకర్ణ రెడ్డి, జక్కిడి మధుసూదన్ రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, కొండా శ్యాంసుందర్ రెడ్డి, కొండా హేమంత్ రెడ్డి బిజెపి బిజెవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా కాంతాల శ్రీనివాస్ రెడ్డి

**అక్షర విజేత: చిగురుమామిడి** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు .తన ఎన్నిక పట్ల సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీటీసీ అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి మండల సహాయ కార్యదర్శి అందె చిన్న స్వామి, సీపీఐ ఇందుర్తి గ్రామ శాఖ కార్యదర్శి ఎండి ఉస్మాన్ పాషా తో పాటు సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి పలువురు సి.పి.ఐ నాయకులు,రైతు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంతాల శ్రీనివాస్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా సి.పి.ఐ లో పని



చేస్తూ, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శిగా,మండల కార్యవర్గ సభ్యులుగా,రైతు సంఘం మండల కన్వీనర్ గా పనిచేశాడని, నిరంతరం ప్రజలు,రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించాడని ఇటు మండలంలో అటు జిల్లాలో పార్టీ, రైతు సంఘం పిలుపుమేరకు అనేక ధర్నాల్లో రాస్తారోకోల్లో పాల్గొని ఉద్యమించాడన్నరు అలాంటి రైతునాయకుడు నేడు రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవ్వడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మార్కెట్ చైర్మన్ రేస్ లో యువజన కాంగ్రెస్ నేత శ్రీకాంత్

**అక్షర విజేత, నారాయణఖేడ్:** నారాయణఖేడ్ నియోజకవర్గం మార్కెట్ చైర్మన్ డ్రెస్ లో మండల హంగేర్గా గ్రామ యువజన కాంగ్రెస్ నేత శ్రీకాంత్ గారు మండలం ఎస్సీ



సెల్ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఎమ్మెల్యే డాక్టర్ పట్ల సద్గురు రెడ్డి అనుచరులుగా ఉండటం ఆయనకు ప్లస్ మరియు యువకుడిగా ఉండటం నిత్యం పార్టీకి సేవకుడిగా పని చేయడంలో ముందు ఉండటం ఆయనకు కలిసి వస్తుందని అని మరియు పార్టీ పెద్దలు ఎంపీ సురేష్ షట్కర్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి ఆశీస్సులు పులస్కంగా ఉండటం కలిసి వస్తుంది అని మండలం ప్రజలు కార్యకర్తలు చర్చించడం జరిగింది.

## కంకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న సిర్పూర్ ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** ఆషాఢమాస బోనాల సందర్భంగా కంకాలమ్మ అమ్మవారిని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు దర్శించు కున్నారు. ఆదివారం కౌటాల మండల కేంద్రంలోని కంకాలమ్మ గుట్టపై వెలిసినకంకాలమ్మ కేతేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే దర్శించుకుని పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఆవరణలో రావి చెట్టు మర్రిచెట్టును నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుల్వ కనకయ్య, భాజపా మండల అధ్యక్షులు నరులే వాను పటేల్, తదితరులున్నారు.

## స్కూల్ ఆవరణంలో పేరుకు పోయిన చెత్త ను శుభ్రం చేయించిన ట్రాలీ ఆటో సభ్యులు



**అక్షర విజేత జిలుగుమిల్లి** శ్రీ జగదాంబ తల్లి ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం పచ్చదనం పరిశు భ్రత కార్యక్రమం భాగంగా ఆటో యూనియన్ మాజీ ప్రెసిడెంట్ యామాల శ్రీనివాసరెడ్డి హై స్కూల్ ఆవరణంలో దట్టంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ తో శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ గెడ్డం. జనార్ధన్,వైస్ ప్రెసిడెంట్ నాగరాజు. సెక్రటరీ రాంబాబు ట్రెజరరీ మనోజ్ కుమార్, యామాల శ్రీనివాసరెడ్డి,%% నరసింహ, ఉస్సె .సునీల్,వాస శీను, సిహెచ్ గోపికృష్ణ. సిహెచ్ పుల్లారావు,శంకరం, ఆనంద్, యాసిన్, మోహన్, బేతంపూడి రవీంద్ర, వీధి వినోద్, ఆర్ కృష్ణ, మురళి,డేవిడ్, సుభాష్ గుప్తా సభ్యులు పాల్గొని శుభ్రం చేయడం జరిగింది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# దేవరకొండలో రేపటి నుంచి స్వచ్ఛదనం-పచ్చదనం



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శ్రమదానం, తాగునీరు, వర్షపునీరు సంరక్షణ, ప్రజా ఆరోగ్య దృష్ట్యా వీధి కుక్కల సమస్య పరిష్కారాలు, ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రపరచుట వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# 7న జరిగే ప్రజా కళల పండుగను విజయవంతం చేయాలి




**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండలో ప్రజానాట్యమండలి కోలాటం కళాకారుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ హాజరై మాట్లాడారు. కళాకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, నూతన కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని వృద్ధ కళాకారులకు నెలకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 7న హైదరాబాద్, రవీంద్రభారతిలో జరిగే ప్రజా కళల పండుగను విజయవంతం చేయాలని కోరారు.

# దేవరకొండలో ఘనంగా స్నేహితుల దినోత్సవం...




**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అధ్యక్షుడు ఎన్వీటీ మాట్లాడుతూ.. పేద ధనిక కుల మత భేదం లేనిది స్నేహం మాత్రమేనని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా స్నేహితులు మాత్రమే ఆపదలో ఆదుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, ఉమా మహేష్, రాపోలు నిరంజన్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువనాయకుడు మృతి



**అక్షర విజేత గద్వాల్ టౌన్**ధరూర్ మండలం ఉప్పేరు గ్రామానికి చెందిన అల్తాఫ్ తెలవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. యువజన కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పని చేస్తున్న అల్తాఫ్ మృతి పట్ల పలువురు నాయకులు ప్రగాడసానుభూతి తెలియజేశారు.

## వర్గీకరణ పేరుతో దళితులను విచ్ఛనం చేసే

# మనువాద కుట్రని తరిమికొడదాం

**ఈ నెల 6వ తేదీన భారీ బహిరంగ ర్యాలీని జయప్రదం చేయండి**

**అక్షర విజేత, నారాయణఖేడ్:**నారాయణఖేడ్ లో మాలల ఐక్య వేదిక సమావేశం ఏర్పటు చేయాడం జరిగింది. ఈ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం దళితులకు వర్గీకరణ పేరుతో విచ్చినం చేయాడం సరైన పద్ధతి కాదని అన్నారు,ఇది కేవలం భవిష్యత్తులో రాజ్యాంగం తీసివేసే కుట్రలో భాగంగా ఉందని అన్నారు కోన్ని రోజులుగా %ాజ% కులంలో వర్గీకరణ అనే అంశంపై సుప్రీం కోర్టులో వచ్చిన తీర్పుపై ఈరోజు మాల జాతి వాలు పలువూరి నారాయణఖేడ్లో అంబేద్కర్ భవన%శీ%లో చర్చించిచడం జరిగింది, ఇందులో సమానంగా మా సోదరులతో మాకు కూడా జనాభా ప్రకారం వాట కేటాయించాలని అందరూ వాల యొక్క అబిప్రాయం తెలపడం జరిగింది. అదే విధంగా ఈ నేల 6 ఆగస్టు మంగళవారం నాడు మాల సోదరులతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్ని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో అందరూ పెద్ద ఎత్తున విజయవంత%శీ% చేయాలని విజ్ఞాప్తి చేసిన్నారు ఈ కార్యక్రమంలో మాల సోదరులు బీమ్ సేన,కోటారి నర్సింలు,దేవరాజు,శ్రీనివాస్. పండారి,రాఘు. గౌతం,మేహన్,గణేష్. అరుణ్ కుమార్, బస్వరాజ్, నర్సాపూర్ శంకర్,సిద్దు. నారాయణ. సంజయ్ కుమార్,జై బీమ్,సురేష్,సంతోష్,నర్సింలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు



## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన ప్రోత్సహించిన ఉపేక్షించం

**రాచకొండ సీపీ సుధీర్ బాబు**

**ప్రజలకు అసౌకర్యం కలిగించిన శ్రీరస్తు**

**బార్ రెస్టారెంట్ హెూటల్ మూసివేతకు ఆదేశాలు**

**అక్షర విజేత,వనస్థలిపురం :**పగలు, రాత్రి తేడా లేకుండా విచక్షణా రహితంగా కస్టమర్లను మద్యం సేవించడానికి, గదులలో ఉండడానికి అనుమతిస్తూ,ఎలాంటి ధృవ పత్రాలు లేకుండా హెూటల్ గదులలో ఉండడానికి అనుమతిస్తూ, చట్ట వ్యతిరేక చర్యలను ప్రోత్సహించడము ద్వారా, పరోక్షముగా రేప్ కి కారణమై, స్థానిక ప్రజలకు ఇబ్బంది కరముగా, వ్యవహరిస్తున్న శ్రీరస్తు బార్ %ఢ% రెస్టారెంట్, హెూటల్ ప్రాంగణాన్ని (బొమ్మరిల్లు కాంప్లెక్స్) సీపీ సుధీర్ బాబు ఐపిఎస్ ఆదేశానుసారం, వనస్థలిపురం ఎస్ ఎచ్ ఓ అశోక్ రెడ్డి విజ్ఞప్తి మేరకు సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్, కందుకూరు, రంగారెడ్డి జిల్లా శ్రీరస్తు బార్ %ఢ% రెస్టారెంట్ హెూటల్ రూమ్ల ప్రాంగణాన్ని బొమ్మరిల్లు కాంప్లెక్స్ కాలనీ, బైరమల్గూడ మూసివేతకు ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..సాధారణ ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా వ్యవహరించే వారిని,



అసాంఘిక కార్యకలాపాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలని కొనసాగించే వారిని, హెూటళ్లు, బార్ %ఢ% రెస్టారెంట్ లు ఇతరత్రా ప్రాంగణాలలో అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్స హించే వారిని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సీపీ సుధీర్ బాబు ఐపిఎస్ హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాచకొండ కమిషనరేట్ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు.

## శ్రమదానం తో రోడ్డు గుంతలు పూడ్చిన బుగ్గారం పోలీస్

**పర్యవేక్షించిన ధర్మపురి సి.ఐ. ఎ. రామ్ నరసింహరెడ్డి**

**అక్షర విజేత జగిత్యాల ప్రతినిధి:**జగిత్యాల జిల్లా బుగ్గారం ప్రధాన రోడ్డు గుంతల మయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారగా పోలీసులు శ్రమ దానం చేసి ఆదివారం లోతైన గుంతలను పూడ్చి ఇబ్బందులు తొలగించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేరకు లోతైన గుంతలు, వర్షానికి నీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది. పరిస్థితులను గమనించిన బుగ్గారం ఎస్సై శ్రీదర్ రెడ్డి ట్రాక్టర్ లతో మొరం పోయించి స్వయంగా శ్రమదానం చేసి గుంతలు పూడ్చి చదును చేశారు. ఎస్సై మాడ శ్రీదర్ రెడ్డి తన ఉదార స్వభావంతో స్పందించి తన సొంత డబ్బులతో అప్పటికప్పుడు కంకర చిప్స్, డస్ట్ కూడా తెప్పించి వర్షాలకు, నీటి నిలువలకు ఎలాంటి తావు లేకుండా, రోడ్డు బాగుండేలా గుంతలు పూడ్చిన మొరంపై చిప్స్ -డస్ట్ కలిపి పోసి లేవలింగ్ చేయించారు. ధర్మపురి సి. ఐ. ఎ.రామ్ నరసింహరెడ్డి ప్రత్యక్షంగా ఈ శ్రమదానం లో పాల్గొని పర్యవేక్షించారు. పలు సూచనలు, సలహాలు అందజేశారు. పోలీసుల శ్రమ దానం - వారి సేవా భావం చూసి మండల వాసులు, వాహన దారులు, బాటసారులు పోలీసులను ఎంతగానో



మెచ్చుకున్నారు. శబ్బాష్ పోలీస్ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాపురెడ్డి,బుగ్గారం హెడ్ కానిస్టేబుల్ పులి రవి కుమార్ గౌడ్, కానిస్టేబుల్ వి.వెంకటేష్ గౌడ్, చంద్ర శేఖర్, సాజిద్, స్వామి, మండల అభివృద్ధి కమిటి కన్వీనర్ అయిన విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి,జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఆకుల రాజన్న, గౌరీ శంకర్,గట్టు గంగారాం, రాజేశం, నర్సయ్య, మల్లయ్య, గంగాపూర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీఅగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**అక్షర విజేత, గోపాలపురం,**గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామంలో 2002- 2005 సంవత్సరం పూర్వ విద్యార్థులు శ్రీ బొల్లిన గంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యర్నగుడెం వారు దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించి సర్వం దగ్ధమైన సంగతి విధేయతమే ఈ నేపథ్యంలో కట్టు బట్టలతో నిరాశ్రయులైన బాధితులకు గ్రామస్తులు తగు



రీతుల్లో సహాయ సహకారాలు అందిస్తున్నారు. అదే రీతిలో స్థానిక ప్రముఖ స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ తమ వంతు సహాయంగా 2000/- రూపాయలు కుటుంబ సభ్యులకు హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రెసిడెంట్ ప్రసాదు , సెక్రటరి బాలకృష్ణ, సభ్యులు రొక్కం శ్రీను, చరణ్ తేజ, మురళీకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

అక్షర విజేత

# దేవరకొండ ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు

నాలుగు కేసులు నమోదు...



అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ మండలంలోని పడమటి తండాలో నల్గొండ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ శాఖ స్థానిక అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. ఆరు లీటర్ల నాటుసారా, 90 కేజీల నల్లబెల్లం, ఐదు కేజీల పట్టిక, 800 లీటర్ల బెల్లం పానకమును సీజ్ చేసి, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, నాలుగు కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిటిఎఫ్ సీఐ సైదులు, ఎస్ఐ నరసింహ, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థిని ఉమామహేశ్వరికి స్కాలర్ షిప్ అందజేత



అక్షర విజేత, గోపాలపురం,దేవరపల్లి మండలంలోని త్యాజంపూడి గ్రామానికి చెందిన యంగల ఉమామహేశ్వరి జి.ఎన్.ఎం.కోర్సులో విద్యాభాసం చేస్తోంది.గత కాలంలో తల్లితండ్రులను కోల్పోయిన ఈమె ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుచున్న నేపత్యంలో సదరు విద్యార్థి విద్యాభివృద్ధికి పార్డ్ ఇండియా సంస్థ గత 6 సం.లుగా ప్రతి సంవత్సరం రూ4000/-లనూ స్కాలర్ షిప్ గా అందించడం జరుగుతోంది.ఈ నేపత్యంలో ఈ సంవత్సరానికి చెందిన స్కాలర్ షిప్ మొత్తం నాలుగు వేల రూపాయలను స్థానిక పార్డ్ ప్రధాన కార్యాలయంలో విద్యార్థి ఉమామహేశ్వరి కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉమామహేశ్వరి తన చదువుకోసం గత 2017 సం.నుండి ప్రతి సంవత్సరం స్కాలర్ షిప్ అందిస్తున్న పార్డ్ ఇండియా సంస్థ వ్యవస్థాపకులు బి.వి. స్వామి తదితర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి దేవరాజు అచ్యుతరావు,ఉప కోశాధికారి సోమశెట్టి వెంకట్రావు, డాక్టర్ సత్యనారాయణ,కొంపెల్ల బాబూరావు, కంప్యూటర్ ఆపరేటర్ హేమకుమార్ పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పట్ల సర్వత్ర హర్షం

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్, మాదిగ సంఘం, మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్, బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అంబేద్కర్ చిత్రపటానికి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి, పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ దళిత సంఘ సభ్యులు స్వీట్లు పంచి, ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మసనం మాదిగలకు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ వెంటనే అమలు చేసి రిజర్వేషన్లు కల్పించాలని తీర్పు సుప్రీంకోర్టు ఇవ్వడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు.



# చేర్యాల మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఆగం రెడ్డికి మాతృవియోగం

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి

అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుర్మ ఆగం రెడ్డి మాతృమూర్తి పుర్మ రాధమ్మ (93) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మృతరాలు రాధమ్మ నివాసంలో ఆమె భౌతికకాయన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆమె మృతిపట్ల దిగ్బంది వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ మేరకు పట్టణ ప్రజలు ఆయా గామస్థులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు వారి ఇంటికి వెళ్లి ఆమె మృతిపట్ల తీవ్ర సంతాపం తెలియజేసి వారి పార్థిదేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.



# మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఛైర్మన్ చల్లా

అక్షర విజేత మహేశ్వరంమన సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకగా ఆషాడ మాస బోనాలు నిలుస్తాయని చల్లా నర్సింహా రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నందనవనం లో జరిగిన బోనాల ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ప్రజలందరూ ఆషాడ మాస బోనాలు జరుపుకుంటారన్నారు. గ్రామదేవతలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు. ఆషాడ మాసంలో అమ్మవార్లు తమ పుట్టింటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి బీసీ సెల్ సతీష్ గౌడ్, మురళి గౌడ్,రాజు గౌడ్,పర్వతాలు, విజయ్ యాదవ్, సాయి యాదవ్, పండు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# బహుజనుల రాజ్యాధికారం కోసం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలతో కలిసి ఉద్యమించాలి

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్




అక్షర విజేత, కొమురవెల్లి: మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లోని ఎల్ఎన్సిటి యూనివార్సిటీ ప్రాంగణంలో ఆగష్టు 3, 4, న తలపెట్టిన గౌడ జాతీయ సమ్మేళనం ముగింపు సందర్భంగా మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగిది. ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో గౌడ, శెట్టి భలిజ, ఈడిగ, శ్రీశయన, కల్బూరి, నాడర్, జైస్వాల్, కళాల్, కళార్, ఏజ్వ, గుప్తా, అహుల్ వాళ్య, వివిధ పేర్లతో పిలవబడే గౌడ సామజిక వర్గం ఆదివారం రోజున మా రాష్ట్రంలో మధ్యప్రదేశ్ భోపాల్ లొ ఐక్యం కావడం శుభపరిమానం గర్వకారణం అన్నారు. గౌడ సామాజిక వర్గం అన్ని రాష్ట్రాలలో దేశవ్యాప్తంగా 14 శాతం వున్నారు. గౌడ సామజిక వర్గం ఆర్థికంగా, సామజికంగా, ఎదిగి రాజ్యాధికారం కోసం బీసీ కులాలను కలుపుకొని పోరాడాలని రాజ్యాధికారం తోనే అన్ని సమస్యలు పరిస్కారం అవడం జరుగుతుంది అన్నారు. బీసీ కులాలలో గౌడ కులస్తులు యాదయ్ లు కలిస్తే రాజ్యాధికారం రావడం కాయం అన్నారు. ఈ కార్యక్రమంలొ జైనారాయణ్ చౌకశే, ఎంఎన్ రాయి, భోపాల్ నగర మేయర్ శ్రీమతి మాలతి, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధి రాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ కోశాధికారి ఎవి బాలేషం గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి బాలసాని సురేష్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొండగొని రవీందర్ గౌడ్, మంద రామారావు గౌడ్ లతో పాటు 22 రాష్ట్రాల గౌడ ప్రతినిధులు, మహిళ లు, మేధావులు, పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని గౌడ సామజిక వర్గాలను కలుపుకొని ఒక్క వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు.

# నగరాభివృద్ధి కోసం రూ.10 కోట్ల నిధులు మంజూరు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరాభివృద్ధికి ఎస్ డీఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) ద్వారా పలు డివిజన్ లలో సిసి రోడ్ డ్రైనేజిలు, పలు కమ్యూనిటీలకు కాంపౌండ్ వాల్ అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రితో చర్చించి వారి ద్వారా 10 కోట్ల రూపాయలు పట్టణ అభివృద్ధి కోసం నిధులు తేవడం జరిగిందని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. ఆదివారం నగరంలోని గెస్ట్ హౌజ్ కు విచ్చేసిన షబ్బీర్ ఆలీని ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసారు. అనంతరం షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో పట్టణ, అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల్లో ఓటమిపాలైన మాట నిలబెట్టుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరిగిందని, అదేవిధంగా మహిళలకు ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్ అందించి ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు వాగ్దానాల్లో ఐదు నెరవేర్చాం త్వరలో పేదలందరికీ ఇంద్రమ్మ ఇల్లు ప్లాటు వున్న వాళ్లకి కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. నిజామాబాద్ పట్టణాన్ని అమృత్ నిధుల ద్వారా 300 కోట్ల రూపాయలు పట్టణానికి తీసుకువచ్చి నీటి సమస్య, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య తీర్చి స్మార్ట్ సిటీగా తీర్చి దిద్దుతానన్నారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పలువురు కార్పొరేటర్లు డివిజన్ ప్రజలు కార్యకర్తలు నాయకులు షబ్బీర్ అలీ కి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు



# ప్రభుత్వాలు విద్యా, వైద్యం ఉచితంగా అందించాలి

**బడా పారిశ్రామిక వేత్తలకు కోట్ల రూపాయలు**

**మాఫీ చేయడం సరికాదు**

**ఎంపీ అరవింద్ పసుపు బోర్డ్ ఊసే లేదు**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వైద్యం ఉచితంగా అందిస్తే చాలని అప్పుడే ప్రజలకు లబ్ధి చేకూరుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు అన్నారు. ఆదివారం సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాల రాజకీయ శిక్షణ తరగతులు, ఏఐటీయూసీ అభినందన సభ కార్యక్రమానికి విచ్చేసి ఆయన టి ఎన్ జీ ఓ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావుకు సన్మానం చేశారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు మాట్లాడుతూ. కేంద్రంలో మోడీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ బడ్జెట్ కేటాయింపు అనేది ఏమాత్రం పేద వాడికి అందుతుందో లేదో అని చూడకుండా లెక్కలు వేసి చూస్తున్నరే తప్ప ఎంతవరకు అందుతుందని చూడటం లేదని అన్నారు. ఈ రంగానికి ఇంత అంటూ బడ్జెట్ పెడుతున్నారని కానీ ఆ బడ్జెట్ పేదలకు పూర్తిగా లబ్ధి చేకూరడం లేదన్నారు. ప్రభుత్వాలు పేదవానికి డైరెక్టుగా లబ్ధి చేకూరే పథకాలు ప్రవేశపెట్టాలని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకు 30 లక్షల కోట్ల రూపాయలు బకాయిలు మాఫీ చేశారని, పేదలకు మాత్రం చెయ్యటానికి మనసు ఒప్పడం లేదని అన్నారు. అసెంబ్లీలో పేద వానికి పక్షాన మాట్లాడే గొంతుకలు కరువయ్యాయని అన్నారు. నిజామాబాద్ లో మోడీ ద్వారా హామీ ఇప్పించిన ఎంపీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు ఎక్కడ పెట్టాడో చూపించాలని, రెండో సారి గెలిచిన అరవింద్ బోర్డ్ ఊసే లేదని బోర్డు తెస్తారా లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు అసెంబ్లీలో బూతులు తిట్టుకుంటూ, సహనం కోల్పోయి ఒకరినొకరు నిందించుకోవడం ఎక్కువైందని ఇలా చేస్తున్న ఎమ్మెల్యేలపై వేటువేయాలని అన్నారు. ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపించేది ప్రజల సమస్యల మీద పోరాటం చేస్తారని గాని, వారి స్వలాభం కోసం కాదని గుర్తు చేశారు. పేదవాని తరుపున మాట్లాడేది ఒక్క సిపిఐ పార్టీ ఎర్ర జండా పార్టీ లేనని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు ఏలిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, పేదవాని సమస్యలు మాత్రం తీరటం లేదన్నారు. పేదవాడు పేదవాడిగానే మిగులుతున్నాడని పేదవాని పక్షాన నిలిచే పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. నేను ఎక్కడికి వెళ్ళినా మాకు ఇవ్వి కావాలని ప్రజలు కోరుతున్నారని, మా సమస్యలు అసెంబ్లీలో లేవనేత్తాలని అడుగుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ పార్టీకి మంచి రోజులు రానున్నాయని పూర్తి చేశారు. అసంఘటిత రంగ కార్మికులను దోపిడీ చేసేందుకు ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు. అంటూ వివిధ పేర్లతో ముందుకు వస్తున్నారన్నారు. అసంఘటిత రంగం కార్మికులు రెండు కోట్లకు పైగా ఉన్నారని ఈ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం అందించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించాలని అన్నారు. అసంఘటితరంగా కార్మికులకు ఒకటో తారీకు జీతాలు అందటం లేదని అన్నారు. ప్రతి పేదవానికి ఎంత చదివితే అంత విద్య, ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అసలైన పేదల పక్షాన పోరాడే జెండా సిపిఐ జెండా అన్నారు. ఈ విషయాన్ని మీరు అసెంబ్లీలో చూశారని గుర్తు చేశారు. ప్రతి పేదవానికి డైరెక్టుగా సాయం చేసే విధంగా సంక్షేమ పథకాలు రూపొందించాలని, ఇండైరెక్టుగా అందించే బడ్జెట్ వల్ల ఉపయోగము ఉన్నప్పటికీ, పేదవారికి లబ్ధి చేకూరడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, సిపిఐ కార్యవర్గ సభ్యులు నాయకులు సాయిలు, విఠల్ గౌడ్, చక్రపాణి, వివిధ సంఘాల బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం పెట్రోల్ బంకులలో పెట్రోల్ డీజిల్ లేక భక్తులకు తీవ్ర ఇబ్బందులు

అక్షరవిజేత, శ్రీశైలం :శ్రీశైల దేవస్థానంలో పెట్రోల్ బంకులలో పెట్రోల్ లేకపోవడంతో వాహనాలన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తులు పట్టించుకోని దేవస్థానం అధికారులు. శని ఆదివారం మరియు సోమవారాలలో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, మరియు ఇతర ప్రాంతాల నుంచి శ్రీశైలం క్షేత్రాన్ని అధిక సంఖ్యలో భక్తులు సందర్శించటం జరుగుతుంది. దేవస్థానం పెట్రోల్ బంకులైనటువంటి ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోల్ బంకులలో ఆదివారం పెట్రోల్, డీజిల్ లేక కొన్ని గంటలపాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవటంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడి భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సెలవు రోజులలో క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు సందర్శిస్తారని అధికారులకు తెలిసిన ముందస్తుగా పెట్రోల్ స్టాక్ నిలుపుకోకపోవడం భక్తుల పట్ల అధికారులకు ఉన్న నిర్లక్ష్యం వెల్లువెత్తుతుంది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న దేవస్థానం అధికారులపై భక్తులు మండిపడుతున్నారు.




## హాయత్ నగర్ సూర్య నగర్ కాలనీలో

# ఘనంగా బోనాల ఉత్సవాలు

అక్షర విజేత, ఎల్బీ.నగర్ హయత్ నగర్ లోని సూర్య నగర్ కాలనీ పరిధిలోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు అనంతుల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారికి బోనాలు సమర్పించినారు సకల సృష్టి అయిన అమ్మవారిని దేశము రాష్ట్రము సుభిక్షంగా చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించామని అన్నారు మహిళలు అమ్మవారికి తల్లికి బోనం సమర్పించి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డప్పువాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు బొడ్రాయికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాసర్ల మహేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బుర్ర జయపాల్ రెడ్డి మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సంజీవరెడ్డి శ్రావణ్ ఐలయ్య రాజేష్ రాజేంద్రరెడ్డి వెంకట్రెడ్డి నరసింహారెడ్డి మహేందర్రెడ్డి సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు సూర్య నగర్ ఫేస్ టు అసోసియేషన్ పోచమ్మ దేవాలయం లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించినారు



# దుర్గా పోచమ్మ తల్లి దేవాలయం లో ఘనంగా బోనాల పండగ ఉత్సవాలు



అక్షర విజేత, ఎల్బీ.నగర్ హయత్ నగర్ వినాయక నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ దుర్గా పోచమ్మ తల్లి కమిటీ,వినాయక నగర్ కాలనీవాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వినాయక నగర్ సంక్షేమ సంఘం వారు మాట్లాడుతూ.. ఇక్కడ వెలిసిన అమ్మవారు కోరిన కోరికలు తీర్చే తల్లి అని తెలిపారు. ఈరోజు లాగే ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నక్క మురళీధర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మామిడాల అచ్యుత్ రెడ్డి,వైస్ చైర్మన్స్ అమ్మడబోయిన విష్ణుమూర్తి, నక్క వెంకటేష్ గౌడ్ ప్రచార కార్యదర్శి శ్రీనివాస గౌడ్, ఎల్మటి రవీందర్ గౌడ్,ఉప్పల్ రాజారావు కార్యవర్గ సభ్యులు కొలను విజయ, రమాదేవి,శ్రీనివాసమూర్తి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి:

## ఎస్ఐ ఎండి నవీద్



అక్షర విజేత కృష్ణ కృష్ణ మండలకేంద్రంలోని వివిధ గ్రామాల ప్రజలు వాహనాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించాలని ఎస్సై ఎండి నవీద్ ఆధ్వర్యంలో పోలీసులతో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది అని ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుప రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు.

# డీజే నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్సై నరేష్

అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండలంలో ఉన్న డీజే నిర్వాహకులకు ఆదివారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై నరేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు. శబ్ద కాలుష్యం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నిబంధనలు అతిక్రమించి డీజెలు నిర్వహించినట్టు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలతో పాటు డీజీలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అక్షర విజేత

## బంగారం మైసమ్మ ఆలయంలో బోనాల సంబరాలు

ప్రత్యేక పూజ నిర్వహించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్ గూడలో బంగారు మైసమ్మ ఆలయంలో జరుగుతున్న బోనాల ఉత్సవాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,తో కలిసి హాజరైన, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జికిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, మేయర్ పారిజాత నరసింహారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు జరిపించి మొక్కులు చెల్లించుకున్న అనిత రెడ్డి,

## నేటి నుండే స్వచ్ఛదనం పచ్చదనం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినస్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని మల్యాల మండలంలో ని అన్ని గ్రామాల్లో ఆగస్టు 5వ తేదీ నుండి ఆగస్టు 9వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని గ్రామ పంచాయతీ లలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లో చేపట్టనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

## ఆర్డీఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో మాట్లాడిన జిల్లా కిసాన్ అధ్యక్షులు :ఎనుముల నాగరాజు

**అక్షర విజేత వడ్డేపల్లి** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్



నియోజక వర్గం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా ఆర్డీఎస్ కెనాల్ కు నీళ్లు వదలాలని అలంపూర్ మాజి ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం రోజు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో జిల్లా కిసాన్ అధ్యక్షులు ఎనుముల నాగరాజు మాట్లాడడం జరిగింది. అందుకు గాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంటనే స్పందించి భారతమాల రోడ్డుకి సంబంధించి బ్రిడ్జి పనులు పూర్తయిన వెంటనే మోటర్ స్టార్ట్ చేసి నీళ్లు వధులుతాం అని చెప్పడం జరిగింది. కావున ఆర్డీఎస్ కాలువ ద్వారా వ్యవసాయం చేసే రైతులు ఇందుకు సహకరించాలని తెలియజేశారు

## శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధం

**హైదరాబాద్, ఆగస్టు 4** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదివారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్నప్రసాదం, వసతి, దర్శనం, లడ్డూ నిల్వలు, ఇంజినీరింగ్ పనులు, వాహనాల ఫిట్‌నెస్, కళాబృందాలు, ఉద్యానశాఖ, రవాణా, కల్యాణకట్ట, గోశాల, శ్రీవారి సేవకులు, టీటీడీ విజిలెన్స్ విభాగం భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. అక్టోబర్ 4న ధ్వజారోహణంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 8న శ్రీవారి గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం ఉంటుంది. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలను రద్దు చేసింది. కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

# ఉమ్మడి రాష్ట్రంలోనే అత్యధిక కాలం మంత్రిగా తుమ్మల అరుదైన రికార్డ్

### ఎన్టీఆర్.చంద్రబాబు.కేసీఆర్రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో తుమ్మల



**అక్షర విజేత దమ్మపేట**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామానికి చెందిన ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి సీ.ఈ.ఓ మాదిరి అలుపెరుగని కృషిచేసిన తుమ్మల నాగేశ్వరరావు.రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావుని.చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీ.ఈ.ఓ అని ఎందుకు పిలవాలి.అనే అంశం మీద ఎన్నో వాస్తవాలు గుర్తు చేయొచ్చు జులై 27 ఉదయం అసెంబ్లీ సమావేశంలో ఉన్న తుమ్మల మధ్యాహ్నాం తన అనుచరుడు జక్కంపూడి అకాల మరణం తో ఆ కుటుంబాన్ని ఓదార్చి సాయంత్రం మూడో ప్రమాద హెచ్చరిక దాటి భద్రాచలం వద్ద ప్రవహిస్తూన్న గోదావరి వరద లపై సమీక్ష సమావేశం లో పాల్గొన్న తుమ్మల.

ఇదొక ఉదాహరణ

1986 లో గోదావరి జల ప్రళయం ఎప్పటికీ గుర్తుండే విపత్తు.ఆ ఏడాది గోదావరి 75.6 అడుగుల నీటిమట్టం తో 27 లక్షల క్యూసెక్కుల వరదనీరు ఆల్ టైమ్ రికార్డ్.ఆ వరద బీభత్సం తో వందల గ్రామాల్లో ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లింది.

ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్

వీ. అర్ పురం మండలంలో వరద పరిస్థితి పరిశీలనకు రాగా నాటి మంత్రి గా తుమ్మలనాగేశ్వరరావు. అక్కడకు చేరుకోవడానికి వాగులు వంకలు దాటి ఎక్కడ.చూసినా లో లెవల్ చప్టాలు కాజ్ వే లు పొంగి పోర్లుతుండగా కారు లో వెళ్ళే.అవకాశం లేక బుల్లెట్ పై ప్రయాణం కొన్ని చోట్ల పడవల పై ప్రయాణం ఇలా ప్రతికూల పరిస్థితుల్లో గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రయాణం చేసి ప్రధాని రాజీవ్ గాంధీ..సీఎం.ఎన్టీఆర్. పర్యటన లో పాల్గొన్నారు.రాష్ట్ర మంత్రిగా భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో ఎన్టీఆర్ రాజకీయ జన్మ ఇవ్వగా మంత్రి పదవి అంటే హంగు ఆర్భాటం కాదు మంత్రి పదవంటే ప్రజా శ్రేయస్సు కోసం పని చేయాలని. ఉమ్మడి ఖమ్మం జిల్లా తలరాత మార్చటానికి పుట్టిన కారణ జన్ముడు మన తుమ్మల.1986 నుంచి నేటి వరకు తుమ్మల మంత్రి పదవిలో రాజకీయ నాయకుడు కంటే ఆయన పని విధానం ఓ బ్యూరో క్రాట్ లా నిరంతరం సమీక్షలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వాటి నిధులు కోసం ఫాలో అప్ చేయటం నిరంతరం సీరియస్ గా ఓ అధికారి మాదిరి కనిపిస్తారు.ఎన్నికల సందర్భం లో తప్ప రాజకీయాల్ని పట్టించుకోరు పార్టీల కతీతంగా తన నియోజక వర్గం కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది నియోజక వర్గాలు తన సొంత నియోజక వర్గం గా భావించే మినిస్టర్ కం సీ.ఈ. ఓ తుమ్మల గెలిచిన మరుసటి ఎన్నికల్లో ఓటమి ఎందుకు అనే ప్రశ్నకు ఆయన రాజకీయాలు చేయరు.అభివృద్ధి మంత్రమే ఆయన తీరు అందుకే ఆయన రాజకీయాల్లో ఉన్న అరుదైన సీ.ఈ.ఓ. ఎన్టీఆర్ క్యాబినెట్ లో మూడుఏళ్ళు..చంద్రబాబు. క్యాబినెట్ లో 9 ఏళ్ళు.కేసీఆర్ క్యాబినెట్ లో 4 ఏళ్ళు ప్రస్తుతం రేవంత్ రెడ్డి. క్యాబినెట్ లో డిసెంబర్ 7 2023 నుంచి మంత్రిగా ఉన్నారు.ఈ ఏడు నెలల కాలంలో తుమ్మల. మంత్రి పదవిలో ఆయన పనితీరు చూస్తే సీ.ఈ.ఓ మాదిరి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తారు.సీతారామ ప్రాజెక్ట్ పనులు ఫాలో ఆఫ్ చేయటం పంప్ హౌస్ లు ట్రయిల్ రన్ కోసం చైనా సాంకేతిక నిపుణులను రప్పించడం.వైరా లింక్ కెనాల్ పనులు త్వరగా పూర్తి చేసి ఈ వానాకాలం లోనే సాగు నీళ్ళు ఇవ్వాలని నిరంతరం పర్యవేక్షణ సాగునీటి ప్రాజెక్టులు తో పాటు జాతీయ రహదారుల నిర్మాణం పై తన అనుభవం తో వాటికి నిధులు అనుమతులు తేవటం ఖమ్మం లో ల్యాండ్ మార్క్ గా స్వామి నారాయణ ట్రస్ట్ గురుకుల పాఠశాల కు మెడికల్ కాలేజ్ కు భూములు కేటాయింపు.చేయించిందం.ఇలా ఇవన్నీ గమనిస్తే.తనకు తానే టార్గెట్స్ పెట్టుకొని ఉదయం నిద్ర లేచిన దగ్గరనుండీ నిద్రకు ఉపక్రమించే వరకు నిత్యం ఫాలో ఆఫ్ చేయడం తుమ్మల నైజం.

తుమ్మల.ఆలోచనలు ఎప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసమే.ఎవ్వరైనా పార్టీ నేతలు పోలీస్ స్టేషన్ పైరవీ లు లాంటివి తెస్తే వినే అవకాశం కూడా ఇచ్చే వారు కాదు దాంతో తుమ్మల.ఎంత అభివృద్ధి చేసినా కొందరు నాయకులు స్వార్థం వల్ల ఓటమి ఆయనకు స్వాగతం పలుకుతుంది.తుమ్మల. ఓడించిన నేతలను శత్రువులు ఏనాడు చూడరు.రాజకీయ వేధింపులు తుమ్మల. చరిత్రలో లేవు.కొందరు నేతలు గ్రామంలో నలుగురైదురికి వ్యక్తిగత పనులు చేస్తారువారు. ఆ నాయకుడు నీ ఆరాధిస్తారు.నేను గ్రామం తలరాత మార్చాలనే పనిలో నేనుంటా.ఎవ్వరో ఇచ్చే నాలుగు పైసలకి ఎదురు చూడటం కాదు దానం చేసే స్థాయికి వాళ్ళను తేవటం నా లక్ష్యం అంటారు తుమ్మల.రాజకీయ నాయకుడు గా కాకుండా సీ.ఈ.ఓ మాదిరి లాంగ్ విజన్ తో తుమ్మలపని చేసారు. అనడానికి నిదర్శనం గా నిలిచిన వాస్తవాలు.1986 గోదావరి వరద విలయం కళ్ళారా చూసిన తుమ్మల గారు మంత్రిగా తన లాంగ్ విజన్ పట్టుదల తో శాశ్వత పరిష్కారం చూపారు.కరకట్ట నిర్మాణం తో గోదావరి వరద గండం లేకుండా భద్రాద్రి కి శ్రీ రామ రక్ష గా నిలిచింది కరకట్ట

కరకట్ట నిర్మాణం తరువాత ఇప్పటికీ పది సార్లు గోదావరి పది సార్లు మూడో ప్రమాద హెచ్చరిక దాటి పరవళ్ళు తొక్కింది 2022 జులై 15 న 71.3 అడుగులు 24 లక్షల క్యూసెక్కుల వరదనీరు పోటెత్తిన భద్రాచలం సేఫ్ జోన్ లో ఉందంటే తుమ్మల. లాంగ్.విజన్.చంద్రబాబు. సహకారం తో.భద్రాచలం డివిజన్ గోదావరి వరదల వేళ బాహ్య ప్రపంచం తో కనెక్టివిటీ లేక జల దిగ్బంధం లో ఉండేది.అత్యవసర వైద్యం నిత్యావసరాలు అందాలంటే రోడ్ కనెక్టివిటీ కోసం కూనవరం వద్ద గోదావరి శబరి సంగమం వద్ద హై లెవల్ బ్రిడ్జి

తాలిపేరు వద్ద హై లెవల్ బ్రిడ్జి

వెంకటాపురం వద్ద హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం తో గోదావరి వరదలు పోటెత్తినా కనెక్టివిటీ కల్పించిన మన్యం సూర్యుడు మన తుమ్మల.

తుమ్మల.రాజకీయ జీవితంలో ముఖ్య విషయం చెప్పాలంటే.ఎవరైనా రాజకీయ నాయకులు పార్టీ మారే ముందు తమ పదవులు కాంట్రాక్ట్ ల కోసం షరతు లు పెడతారు.కానీ.తుమ్మలమాత్రం తన పదవులు ముఖ్యం కాదు గోదావరి జలాలతో.ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం హామీ ఇస్తే పార్టీ మారతానని కేసీఆర్ కు షరతు పెట్టిన అరుదైన ప్రజా నాయకుడుగాఎదిగిన.తుమ్మల కేసీఆర్ పిలుపు తో రాజకీయ జన్మ ఇచ్చిన తెలుగుదేశం వీడి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం తుమ్మల. 2014 సెప్టెంబర్ 5 న టీ.అర్.ఎస్ లో చేరారు.ఎమ్మెల్యే గా లేక పోయినా కేసీఆర్. తుమ్మలని. క్యాబినెట్ మంత్రి చేసారు. అంటే అది తుమ్మల కార్యదక్షత పరిపాలన అనుభవం.మారిన రాజకీయ పరిస్థితుల్లో తుమ్మల. రేవంత్ రెడ్డి. పిలుపు తో సెప్టెంబర్ 16.. 2023 న కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరేముందు సీఎం రేవంత్ రెడ్డితో. ఉన్న సాన్నిహిత్యం తో షరతు పెట్టారు.కేసీఆర్ పాలనలో నిలిచిన సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడమే తన రాజకీయ సంకల్పం అని చెప్పారు.రేవంత్ రెడ్డి. క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న తుమ్మల. ఈ ఏడు నెలల కాలంలో మంత్రిగా తన పనితీరు సీ.ఈ.ఓ అనే చెప్పేలా ఉంది తుమ్మల పనితీరు.మంత్రిగా సీతారామ ప్రాజెక్ట్ పనులు.గోదావరి వరదలు పెద్దవాగు ప్రాజెక్ట్ ఆనకట్ట తెగి వరద లో 31 మంది చిక్కితే ఆ రోజు మంత్రిగా ఉన్న తుమ్మల ఓ సీనియర్ అధికారి గా పని చేసారు.రెండు ప్రభుత్వాల అధికారులను కోఆర్డినేట్ చేసే పనితీరు సీ.ఈ.ఓ స్థాయి కి నిదర్శనంగా నిలుస్తుంది.ఎంతో మంది రాజకీయ నాయకులను చూస్తుంటాం కానీ రాజకీయాలను ఓ ఉద్యోగం లా సుదీర్ఘ కాలం 17 సంవత్సరాలు గా మంత్రిగా తుమ్మల. మంత్రి పదవి అంటే ఆర్భాటం కాదు ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే నేత గా అరుదైన నేతగా నిలిచారు.దటీజ్ తుమ్మల అందుకే ఆయన ప్రజా నాయకుడు ది లీడర్ గా నిలిచారు.ది లీడర్ తుమ్మల.సీ.ఈ.ఓ ఇన్ పాలిటిక్స్ లో నిలిచారు. అని అంటున్నారు.తుమ్మల అభిమాన సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు.

## కళ్యాణం లక్ష్మి, షాదీ ముబారక్ , చెక్కులు పంపిణీ

పినప నియోజకవర్గ యమ్ యల్ ఎ, పాయం వెమకటేశ్వరులు,

**అక్షరవిజేత:-భూర్గంపహాడ్,**బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డ్ వద్ద గల రైతు వేదిక హాల్,వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కళ్యాన్న లక్ష్మి,షాదీముబారక్ చెక్కులు లబ్దిదారులకు పినపాక యం పాయం వెంకటేశ్వరులు పంపిని చేసారు,మరియూ భూర్గంపహాడ్ తహాశీల్దార్ యమ్ది ముజాహిద్ ఈ క్రయక్రమంలో వేదిక పై పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ది పనులు గురించి చెప్పరు,దేశంలో ఎక్కడ లేని విద్దంగా తెలంగాణ ను కాంగ్రెస్ పార్టీ అబివృద్ధి పాదం తీసుకు వెళుతుంది అని అన్నారు ,ఇల్లు లేని వారికి ఇ మ్దిరమ్మ ఇల్లు , మరియు కొత్త రేషన్ కార్డులు త్వ రాలోని వుంటాయి అని తెలిపేరు,ఈ కార్యక్రమములో తహాశీల్దార్ యమ్ది ముజాహిద్ రెవెన్యు సిబ్బంది పల్గున్నారు,మరియు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో వచ్చేరు..

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్లు

-భవిష్యత్ లో కొనుగోలు దారులకు తప్పని తిప్పలు

-పట్టించుకోని మున్సిపల్ అధికారులు

-వెంచర్ నిర్వహకులకు మున్సిపల్ అధికారుల అండదండలు

-బై నెంబర్ లతో రిజిస్ట్రేషన్ లు



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి**ఇల్లు కట్టుకోవాలనే సామాన్యులను ఆకాంక్షలను ఆసరాగా చేసుకుంటున్న రియల్టర్లు నిండా ముంచేస్తున్నారు. ఎలాంటి అనుమతుల్లేని వ్యవసాయ భూములను ప్లాట్లుగా అమ్ముతున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ పరిధిలో విద్యానగర్ కాలనీ,సర్వి నగర్ కాలనీ, కంటయపాలెం రోడ్డు,పాలకేంద్రం దగ్గర హనుమాన్ నగర్ కాలనీ,పి ఎస్ ఆర్ స్కూల్ పక్కన కొకొల్లలుగా నాన్ లే అవుట్ వెంచర్లుగా వెలిశాయి. తాజాగా తొర్రూరు పట్టణ కేంద్రానికి అత్యంత చేరువలో ఉన్న నితిన్ భవన్ వెనుక పరిధిలో ఓ భారీ నాన్ లే అవుట్ వెలిసింది. తొర్రూరు పట్టణ పరిధిలో పలుచోట్ల కొన్ని ఎకరాల స్థలంలో నాన్ లేఅవుట్ వెంచర్లు చేశారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న ఈ వెంచర్‌లు కోన్ని రోజుల క్రితం నుంచి అమ్మకాలు జరపుతూ లక్షల్లో అమ్మకాలు జరిపి కోట్లలో కూడా పెట్టుకున్న రియాల్టర్లు అని విశ్వసనీయసమాచారం. ఈ వెంచర్లలో గ్రీన్ ల్యాండ్, వాటర్ ఫెసిలిటీ, డ్రైనేజ్ , రహదారి, కరెంటు,లాంటి ఎలాంటి అనుమతులు లేకుండా రిజిస్ట్రేషన్లు సాగిస్తూ ప్లాట్లను విక్రయిస్తుండటం గమనార్హం. ఎలాంటి అనుమతుల్లేకుండా సాగుతున్న ఈ అక్రమ దందాను అడ్డుకోవాల్సిన మున్సిపల్ కమిషనర్,గప్‌చుప్‌గా వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది.

వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి కొనుగోలుదారులకు వల సుమారు కొన్ని ఎకరాల కొద్ది భూమిని వెంచర్‌గా ఏర్పాటు చేసి ఇష్టరజంగా అమ్ముకొస్తున్నారని స్థానికులు చెప్పుకొస్తున్నారు. తొర్రూర్ మున్సిపాలిటీ కావడంతో భారీ డిమాండ్‌తో ప్లాట్లను అంటగడుతున్నారు. గజం రూ.20వేల నుంచి రూ.30వేల వరకు అమ్మకాలు సాగిస్తుండటం గమనార్హం. లే అవుట్ పర్మిషన్లు లేని భూముల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు లభించడం లేదు. దీంతో సాగు భూములను ప్లాట్లుగా భావించి కొనుగోలు చేసిన వారు ఇప్పటికే నానా అగచాట్లు పడుతున్నారు. కొనుగోలు చేస్తే అంతే... భవిష్యత్తు లో తప్పని తిప్పలుధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటవుతున్న వెంచర్ల కారణంగా ప్లాట్ల కొనుగోలుదారులు నిలువునా మునిగిపోతున్నారు. లే అవుట్ లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే నిబంధనల మేరకు రోడ్లు ఉండని కారణంగా సొంతంగా స్థలం వదిలేసుకోవలసిన పరిస్థితులు ఉంటాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు వెంచర్లలోని రోడ్లు 40 ఫీట్ల వెడల్పు ఉండాలి. అంతకు తక్కువ వెడల్పు ఉన్న పక్షంలో నిర్ణీత వెడల్పునకు సరిపడా స్థలాన్ని ప్లాటులో నుంచి మున్సిపాలిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఇంటి నిర్మాణానికి అనుమతులు లభిస్తాయి. ఒకవేళ 40 ఫీట్ల వెడల్పు గలిగిన రోడ్లు ఉన్నప్పటికీ లేఅవుట్ అనుమతులు లేని కారణంగా ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు కావు. దీంతో ఇల్లు నిర్మాణానికి అనేక ఆటంకాలు ఏర్పడుతాయి. లే అవుట్ లేని ప్లాట్లలో ఇల్లు నిర్మించదలిస్తే ముందుగా లే అవుట్ రెగ్యులేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్) ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. దాన్ని ప్లాటు యజమానే భరించాల్సి ఉంటుంది.

వెంచర్ కు ఉండాల్సిన నియమనిబంధనలు ఇవి

ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారీతిన వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. వెంచర్లు ఏర్పాటు చేసే స్థలంలో యజమానులు 40 ఫీట్ల వెడల్పు రోడ్లను నిర్మించాలి. రోడ్ల చివర్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను సిమెంట్, కాంక్రీటుతో నిర్మించాలి. కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి, విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకొనే ప్రజలకు ఆహ్లాదం కోసం డీటీసీపీ నిబంధనలను అనుసరించి పార్కుకు స్థలం వదలాలి. అందులో సొంత ఖర్చులతో మొక్కలు నాటి అభివృద్ధి చేయాలి. దీని కోసం మున్సిపాలిటీకి 10 శాతం స్థలం వెంచర్ యజమాని అప్పగించాల్సి ఉంటుంది. సదరు స్థలాన్ని మున్సిపాలిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలి. ఈ ఏర్పాట్లు అన్ని చేశాక లే అవుట్ అనుమతులకు దరఖాస్తు చేయాలి. అధికారులు నిబంధనల మేరకు అభివృద్ధి జరిగిన పక్షంలో లే అవుట్ అనుమతులు మంజూరు చేస్తారు. లే అవుట్ అనుమతులకు నిర్ణీత ఫీజును ప్రభుత్వానికి చెల్లించాలి. ప్రస్తుతం తొర్రూరు శివారులో నలువైపులా వెలిసిన వెంచర్‌లో ఎక్కడా పై నిబంధనలు అమలు కావడం లేదు. సామాన్యులకు ఆర్థిక భారాలు కలగడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికీ లక్షల్లో గండి పడుతోంది. ఇలాంటి అక్రమ వెంచర్లలో ఫ్లాట్లు అమ్మకాలు అమాయక ప్రజలకు కొనుగోలు చేపించే వ్యక్తులు ప్రభుత్వ ఉపాధ్యాయులు అయ్యి ఉండటమే విశేషం.

# జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు

తొర్రూరు పట్టణ కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్

రాష్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్ పై నిఘా



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ (ఐపీఎస్)ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణ కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.అంతే కాకుండా మైనర్ డ్రైవింగ్,రాష్ డ్రైవింగ్ పై నిఘా పెట్టడం జరిగింది.ప్రజలకు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు గురించి అవగాహన కలిపించాలి అని అధికారులకు సూచించరు.తాగి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడివేసినవారు అవుతారని ఎస్సై అన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు అని తల్లిదండ్రులు తమ పిల్లలపైన నిఘా ఉంచాలని అన్నారు.ప్రతి మోటార్ సైకిల్ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకుండా ఉండడంవల్ల చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు తరచుగా మరణించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని, త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్ సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం



**అక్షర విజేత రాజేంద్రనగర్** శంషాబాద్ కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ఆర్థిక పరిస్థితితో చితికి పోతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో దోహదపడుతుందని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలానికి చెందిన 12 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు రూ.12, 50,వేల,రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు చెన్నం అశోక్,వై.కుమార్, జాంగిర్ ఖాన్,మురళి యాదవ్,ప్రవీణ్ గౌడ్, కొనమల శ్రీనివాస్, సురేష్ గౌడ్,జ్ఞానేశ్వర్ యాదవ్,అజార్, చందు,బంటి,విజయ్ గౌడ్, మనోహర్ గౌడ్,మురళి గౌడ్, నాయకులు పాల్గొనడం జరిగింది.

# రోజురోజుకు పెరుగుతున్న దోమల సంఖ్య..!!

దోమలు కుట్టడం వల్ల ప్రమాదకరమైన రోగాలు..!!

ప్రత్యేక అధికారి స్పందించాలి..!!

రాత్రి వేళలో దోమల నివారణకు ఫాగింగ్ ఏర్పాటు చేయాలి..!!

**అక్షర విజేత వీపనగండ్ల:** దోమ చిన్నదైనప్పటికీ, ఈ కీటకాలు భూమిపై ఉన్న ఇతర జంతువులు లేదా కీటకాల కంటే అనారోగ్యాన్ని వ్యాప్తి చేయగల సామర్థ్యాన్ని అధికంగా కలిగి ఉంటాయి. దోమలు దాదాపు పదిహేనుకి పైగా రోగాలను వ్యాపింప చేస్తాయి. వాటిల్లో ప్రమాదకరమైనవి డెంగ్యూ,జికా వైరస్, ఎల్లో ఫీవర్, చికెన్ గున్యా, బోదకాలు, మలేరియా,వెస్ట్ నైల్ ఫీవర్ ఇవన్నీ కూడా దోమలు వల్ల మాత్రమే వ్యాప్తి చెందుతాయి.మన శరీరం నుంచి వచ్చే కార్బన్ డయాక్సైడ్ దోమలను ఆకర్షిస్తుంది. అందులోనూ ఆడదోమలు పిల్లల్ని కనాలంటే మన రక్తం అవసరం. రక్తంలోని ఎమైలో ఆమ్లాలు ఉంటేనే ఆ దోమ గుడ్లు పరిపక్వం అవుతాయి. మనుషులను కుట్టేది ఆడదోమలే. ఒకరి నుండి మరొకరికి రోగాలను అంటి చేస్తాయి. అందుకే ఇంతలా రోగాలు వ్యాప్తి చెందుతున్నాయి. అవి ఒక్కసారి మగ దోమ నుంచి శుక్ర కణాలను పొంది దానితోనే దాదాపు 15 సార్లు గుడ్లు పెట్టగలదు. ఒక్కో దోమ 30 రోజులు జీవిస్తుంది. వీపనగండ్ల మండల కేంద్రంలో రోజురోజుకు దోమలు అధికంగా పెరిగి ప్రజలపై విరుచుట పడుతున్నాయి. వీటి వలన గ్రామంలోని ప్రజలకు అనేకమైన రోగాలు వ్యాప్తి చెందుతున్నాయి. కాబట్టి ప్రత్యేక అధికారి గ్రామంలో అధికంగా పెరుగుతున్న దోమలను అరికట్టేందుకు రాత్రివేళలో దోమల నివారణ కోసం ఫాగింగ్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# మన ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి**చేసే వృత్తి తో పాటు స్నేహాన్ని కూడా ఒక భాగం చేసుకొని మన ప్రెస్ క్లబ్ కోరుట్ల పాత్రికేయులు ఒకరికొకరు సహాయ సహకారాలు అందజేస్తూ సమాజ సేవలో నిమగ్నమై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఆదివారం ఘనంగా స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. స్నేహితుల దినోత్సవం వేల ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని మిఠాయిలు తినిపించుకుంటూ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రెస్ క్లబ్ అంటేనే మనము అనే అర్థం ఉందని దానిని సార్థకత చేసుకునేందుకు మనం ముందు ముందు అనేక కార్యక్రమాలు చేసుకుందామని మన ప్రెస్ క్లబ్ పాత్రికేయులందరూ ఒక కుటుంబం వలే కలిసి ఉండటం చాలా సంతోషంగా ఉందని ఎన్ని విమర్శలు ఎదురైనా ఎంతమంది ఎన్ని కుట్రలు పన్ని మన ప్రెస్ క్లబ్ పాత్రికేయులను విడదీయాలని ప్రయత్నించిన మన స్నేహాను బంధం ఇలాగే కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అల్లే రాము గౌరవ సలహాదారులు కటకం గణేష్ నీలి అనిల్, గంగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లింగ ఉదయ్ కుమార్ కొండ్లేపు అర్జున్ సైదు గంగాధర్ కత్తి రాజ్ శంకర్ వనదడుగుల నాగరాజ్, చిట్యాల గంగాధర్, గుడిసె కోటేష్, గిన్నెల శ్రీకాంత్, బాలే అజయ్, బెజ్జారపు ఉమేందర్, మిట్టపల్లి బుచ్చిరెడ్డి, డాక్టర్ మ్యాకల సూర్య ప్రకాష్, కోడూరి ప్రేమ్, మహేష్, దయ మదన్, మదన్మోహన్, జాగిలం కరుణాకర్, విజయ్, సురేష్ పాల్గొన్నారు.



అక్షర విజేత

# మార్తి.కృష్ణ దాతృత్వం మానవత్వానికి నిదర్శనం

దహన సంస్కారాలకు సహకారం పుణ్యకార్యం

నిరుపేదల దహన సంస్కారాల్లో మానవత్వం చాటుకోవాలి

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**అక్షరవిజేత కోదాడ**దహన సంస్కారాలకు సహకారాలు అందించడం పుణ్య కార్యమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు.ఆదివారం బాలాజీ నగర్ లోని స్మశాన వాటికలో మార్తి. కృష్ణ తన తండ్రి మార్తి. లక్ష్మీ నరసయ్య జ్ఞాపకార్థం ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కోల్డ్ ఛాంబర్ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. నిరుపేదలకు అంతిమ సంస్కారాలు చేయడం మానవత్వం అన్నారు.ప్రతి వ్యక్తికి చివరి మజిలీ స్మశాన వాటిక అని బాలాజీ నగర్ స్మశాన వాటికలో ఇబ్బందులు కలగకుండా పుట్టగుంట. రమేష్ బాబు జ్ఞాపకార్థం వారి కుమారులు బాధ్యతలు తీసుకొని నిర్వహణ చేయడం అభినందనీయం అన్నారు.రాష్ట్రంలోనే బాలాజీ నగర్ స్మశాన వాటిక ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.అద్దె ఇంట్లో ఉండేవారు ఇబ్బందులు పడకుండా ఇటువంటి ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇటువంటి పుణ్యకార్యాలకు తన సహకారం తప్పకుండా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎర్నేని బాబు,ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, రామారావు,కౌన్సిలర్ స్వామి నాయక్, రమణ నాయక్,సుశీల రాజు,రావెళ్ల.కృష్ణారావు, తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకుడు రాయపూడి వెంకటనారాయణపిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి. శ్రీనివాస్ రెడ్డి, పెండం.వెంకటేశ్వర్లు, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు

# సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీహరిరావు బదిలీ

**అక్షర విజేత, గోపాలపురం,**ఏలూరు రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డి నరసింహకిషోర్ పలువురు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారికి బదిలీ ఉత్తర్వులు జారీ చేసారుబదిలీల్లో భాగంగా దేవరపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కర్రి శ్రీహరిరావు కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్ బాధ్యతలు చేపట్టనున్నారుదేవరపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతల్లో మూడు వసంతాల కాలంలో ఆయన విధినిర్వహణ మరపురానిది నిత్య విద్యార్థివలె సమాజాన్ని పరిశీలించడం ఆయన నైజం

శాంతి బద్రతలు కాపాడటం కోసం రాత్రీ పగలు లేకుండా కుటుంబం కన్నా సమాజమే మిన్న అనే వివేక పథంతో అలుపూ సొలుపూ లేకుండా ఆయన చేపట్టే బాధ్యతలు వ్యవస్థలకు ఆదర్శంసమాజంలో భిన్న మనస్తత్వాలు విభిన్న తీరు తెన్నులు విపరీత పోకడలు వ్యవస్థీకృత సమస్యలూ కొనసాగుతూనే ఉంటాయనేది అక్షర సత్యంబాధితుల సమస్యను గుర్తించి పరిష్కారం కోసం అధికారిగా కుటుంబ సభ్యునిలా పెద్దన్నలా మనో వైజ్ఞానిక శాస్త్ర నిపుణునిలా న్యాయశాస్త్ర కోవిధునిలా



ఆయన తీరు తీసుకొనే నిర్ణయాలు భారత రాజ్యాంగ స్పృహకు అద్దం పడతాయి మానవతావాది శ్రీహరి సార్

ఆయనకు మనిషంటే ప్రేమానురాగాలు పకృతి అంటే

మమకారంప్రమాదం జరిగిన తక్షణమే సంఘటనా స్థలికి చేరుకుని క్షత గాత్రులకు ప్రాథమిక వైద్య చికిత్స అందించడం డీకంపోస్ట్ అయిన శరీరాల్ని కూడా తన బాధ్యతగా చేతులతో మోయడం అనాథ వృద్ధాశ్రమాలకు నిరుపేద విద్యార్థులకు నేనున్నాను అంటూ సహకరించడం ఆయన సుగుణాలుపోలీస్ మరియు జర్నలిస్ట్ బాధ్యతలను ఇరువురి స్నేహ బంధాలను పెంపొందించిన శ్రీహరి దేవరపల్లి నుండి బదిలీ అయ్యారు.

# సింగరేణి పరిరక్షణ ఉద్యమంలో ప్రజలు కలసి రావాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య




**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**సింగరేణి పరిరక్షణ ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర కొత్తగూడెం వచ్చిన సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ బొగ్గు బ్లాకుల వేలానికి నిరసనగా సింగరేణి పరిరక్షణ కొరకు సిపిఎం రాష్ట్ర కమిటీ చేపట్టిన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలం ప్రక్రియను చేపట్టిందని ఇప్పటికే రాష్ట్రంలో శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ లను వేలం వేశారని పూర్తిగా సింగరేణి నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణలో నాలుగు బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన గత ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదని ఆయన విమర్శించారు. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించిన బొగ్గు గనుల వేలం ప్రక్రియలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొనడం సరైనది కాదని ఆయన విమర్శించారు. సింగరేణి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తున్నాం అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వేలం ప్రక్రియలో పాల్గొనడం ఏంటని ముఖ్యమంత్రిని వివరణ అడగగా అది నాకు తెలియకుండా బట్టి పాల్గొన్నాడని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ కూడబలుకునే సింగరేణి నిర్వీర్యం చేసే కుట్రలు సాగిస్తున్నారని ఇది ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి వేలం పట్ల తమ వైఖరి వివరించాలని సింగరేణి సంస్థను కాపాడడం కోసం సింగరేణి ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం మీద పోరాడాలని ఆయన సూచించారు.సింగరేణి సంస్థను ఏర్పాటు చేసిందే బొగ్గు బ్లాకుల తవ్వకాల కోసమని అలాంటి బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం తన కార్పొరేట్ భక్తిని చాటుకుంటోంది అని అన్నారు. సింగరేణి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సిపిఎం నిర్వహిస్తున్న దేశభక్తిగీత పోరాటంలో అన్ని పక్షాలు కలిసి రావాలని జాతి సంపాదన కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 5వ తేదీన ముగింపు సభ కొత్తగూడెంలో ఉంటుందని ఈ సభకు సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ఆశయ్య జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ ఏజే రమేష్ కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మందా నరసింహారావు నాయకులు డి.వీరన్న విజయగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పు 6:1చెల్లదు

**అక్షరవిజేతభీమవరం:** సుప్రీం కోర్ట్ తీర్పులు ఏవైనా రాజ్యాంగానికి లోబడి ఉండాలి. సుప్రీంకోర్టు, పార్లమెంట్, రాష్ట్రపతి, రాజ్యాంగానికి లోబడి పనిచేయాలి. ఆర్టికల్ 341ప్రకారం సుప్రీంకోర్టుకి వర్గీకరణ చేసే హక్కులేదు. ఆర్టికల్ 341ను సవరించిన తర్వాతే సుప్రీంకోర్టుకు అ అధికారం వస్తుందని అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల. భరత్ తెలిపారు. ఆర్టికల్ 14,15,16,18ప్రకారం దళితులకు రాజ్యాంగం అన్ని హక్కులు ప్రసాదించింది. సోమవారం తీర్పును పునఃసమిక్ష చేయామని రివ్యూ పిటిషన్ వేయనున్నట్లు భరత్ తెలిపార

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**అక్షర విజేత, గోపాలపురం,**గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం దేవరపల్లి మండలం పలంట్ల గ్రామంలో స్కూల్ వద్ద నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణ వైద్యశాల వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ వైద్య శిబిరానికి 150 మంది పరీక్షలు చేశారు, ఉచిత ఆపరేషన్లకు 24 మందిని సిఫార్సు చేశామని దేవరపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కూచిపూడి తిలక్ తెలిపారు ఈ కార్యక్రమానికి డాక్టర్ సిహెచ్ నాగరాజు, కోఆర్డినేటర్ శ్రావణి, సూపర్వైజర్ కే రాము, లైన్స్ క్లబ్ సభ్యులు,మండల టిడిపి నాయకులు కొయ్యలమూడి చినబాబు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కూచిపూడి తిలక్ మాట్లాడుతూ లయన్ జెడ్ సి డి సూర్య ప్రకాష్ రావు ప్రోత్సాహంతో మరియు లైన్స్ క్లబ్ సభ్యులు సహకారంతో ఇటువంటి ఉచిత శిబిరాలు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# అగ్నిమా పక. కేంద్రంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం.



**అక్షర విజేత గద్వాల బ్యూరో** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లో ఈ యొక్క వీడ్కోలు సమావేశము. డిస్టిక్ ట్ట్. ఫైర్ ఆఫీసర్. . ఎ. శ్రీ దాస్ ని. సన్మానం చేసి సత్కరించిన. పులిపాటి వెంకటేష్ మాజీ కౌన్సిలర్ డి ఎఫ్ ఓ. శ్రీ దాస్ గత నాలుగున్నర సంవత్సరాల నుండి. గద్వాలలో జిల్లాలో ఎన్నో సేవలు. ప్రజలకు సేవలు చేసినారు మండుటెండలో ఎన్నో పల్లెటూరులో పట్టణాల్లో రోజు ఎక్కడో చోట. ఫైర్ జడగం జరుగుతున్నది. అలాంటి సమయంలో ఉద్యోగ రీత్యా విజయవంతంగా ప్రజలను కాపాడి ప్రజలతో మెప్పుంది ఎంతో ముఖ్యమైన సేవలో అందించిన డీఎఫ్ఓ గారు బదిలీ అయితున్నందుకు చాలా బాధాకరంగా ఉన్న ఉద్యోగరీత్యా ఎక్కడికి బదిలీ చేస్తే అక్కడికి వెళ్లాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి ఇక్కడ సేవలు చేసినట్లుగా బదిలీ అయిన హైదరాబాదులో కూడా ఉన్నతమైన సేవలు అందిస్తారని అదేవిధంగా తన కుటుంబాన్ని కూడా ఆనందంతో ఉండు ఇలా పాపలతో ఉండాలని మనసారా కోరుచూ సన్మానించి సత్కరించడం జరిగినది

# నాగార్జున సాగర్‌కు పోటెత్తుతున్న వరద

**నల్గొండ:** నల్గొండలోని నాగార్జున సాగర్ డ్యామ్‌కు వరద పోటెత్తుతున్నది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ఇంకా కొనసాగుతుండడంతో డ్యామ్ నిండుకుండలా మారుతున్నది. ప్రస్తుతం డ్యామ్ శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 5లక్షల క్యూసెక్కులకుపైగా వరద వస్తున్నది. సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 312.505 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 266.358 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 573.90కు చేరింది. వరద కొనసాగుతుండడంతో ఉదయం వరకు డ్యామ్ పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ఉదయం 8 గంటల వరకు గేట్లు ఎత్తనున్నట్లు అధికారులు తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

# పాపన్నపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అక్షరవిజేత,పాపన్నపేటమండల కేంద్రమైన పాపన్నపేట మంజీరా గార్డెన్స్ లో ఆదివారం 1992-93 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి ఎక్కడెక్కడో వివిధ రంగాలలో స్థిరపడ్డ విద్యార్థినీ,విద్యార్థులు కార్యక్రమానికి హాజరై, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈసందర్భంగా పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చవుకుని మరణించిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు మౌనం పాటించి, కార్యక్రమ ప్రారంభానికి జ్యోతి ప్రజ్వలన చేశారు.అప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆప్యాయతను పంచుకున్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శనం తమ జీవితాలను ఏ విధంగా తీర్చిదిద్దిందో వివరించారు.పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అలారం గంటను పాఠశాల ప్రదనోపాధ్యా యులు నాగరాజు అందజేశారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కోటయ్య, జనార్ధన్, బిచ్చయ్య,ప్రభాకర్, జనార్ధన్,నందగోపాల్, జగ్గారెడ్డి, సత్తయ్య, విట్టల్, పూర్వ విద్యార్థులు సింగారపు



సత్యనారాయణ గుప్తా, చీనూరి కుమార్ గుప్తా,వెంకట రమణ గౌడ్,మదిరే ప్రసాద్ గుప్తా,మదిరే ప్రసాద్,పోల శ్రీనివాస్,కొడపాక యాదగిరి,అచుకట్ల రమేష్,వంజరి సురేష్,గడీలశేషశయనా రెడ్డి, మన్నెం రాజ్ కుమార్, సాయిబాబా, ప్రభులింగం, రామకృష్ణ, శ్రీనివాస్,కోవూరు సంతోష్ కుమార్, మసూద్, నుసురత్, మునువర్ శోభారాణి, మమత,సంతోష్ కుమార్,లావణ్య రూప,మంజుల,బట్టు శ్రీధర్ రాజు, బాలప్ప,సుధాకర్, గోపాల్ గౌడ్,కేవుల,అజీమోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించాలి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో ఆదివారం రోజున స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మోర్తాడ్ మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామంలోని రోడ్ల పక్కన పలు వీధులలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ, కార్యదర్శి పబ్బా సంజీవ్, కోశాధికారి సామ శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు గానీ మనకు నచ్చిన మొక్కలను నాటి, వాటిని సంరక్షించి మొక్కలు పెద్దవిగా పెరిగేలా కృషి చేయాలన్నారు. మొక్కలు పెరగడం వల్ల కాలుష్యాన్ని నివారించి,స్వచ్ఛమైన గాలి అందిస్తుందని, వాతావరణంలో సైతం స్వచ్ఛమైన మార్పు రావడమే కాకుండా, పుష్కలమైన వర్షాలు కురుస్తాయని వారు అన్నారు. మొక్కలు నాటడం కాకుండా పెరిగి పెద్దవి అయిన తర్వాత వాటిని నరకడం సమంజసం కాదని వారు హితవు పలికారు. స్నేహితులంటే ప్రాణమిచ్చే వారని, అందుకే స్నేహం మంచివారితో చేస్తే, మంచి జరుగుతుందని, స్నేహ బంధాన్ని మించింది మరో బంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మామిడాల మనోహర్, తీగల రమేష్, పలువురు పాల్గొన్నారు.



# చింత ఉషారాణిని అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర విజేత, మోర్తాడ్ : అమెరికాలో ఉత్తర అమెరికన్ తెలుగు అసోసియేషన్ మహిళా మండలి కమిటీ అధ్యక్షురాలు మోర్తాడ్ వాసి చింత ఉషారాణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా మోర్తాడ్ గ్రామానికి చెందిన మాజీ ఎం.ఈ.ఓ, మాజీ సర్పంచ్ నందగిరి సత్యనారాయణ కుమార్తె చింత ఉషారాణిగత 18 సంవత్సరాలుగా తన భర్త, పిల్లలతో అమెరికాలోని నార్త్ అమెరికన్ న్యూ జెర్సీలో గ్రీన్ కార్డు హోల్డర్ గా నివాసం ఉంటున్నారు. అమెరికాలో అమెరికాలోని నార్త్ గ్రీన్ కార్డ్ హోల్డర్ పొంది, అమెరికన్ తెలుగు మహిళా మండలి కమిటీ అసోసియేషన్ అధ్యక్షురాలుగా కొనసాగుతూ, తెలంగాణ, ఆంధ్ర ప్రాంత వాసులకు ఎనలేని సేవలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీ.ఎం. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన నేపథ్యంలో మోర్తాడ్ గ్రామానికి చెందిన మాజీ ఎం.ఈ.ఓ. నందగిరి సత్యనారాయణ కుమార్తె చింత ఉషారాణిని తెలంగాణ సీ.ఎం. రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి చింత ఉషారాణికి పుష్పగుచ్చాలు అందించి అభినందించడం పట్ల మోర్తాడ్ మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్ , మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, మోర్తాడ్ మండల ఎస్టి, సెల్ మండల అధ్యక్షుడు మాలవత్ సుంకేట్ సుధీర్, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ



యువజన సంఘం ఉపాధ్యక్షులు తీగల సంతోష్, మోర్తాడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కడపటి రాజేశ్వర్, అర్గుల్ రమేష్, కడపటి రమేష్, మాజీ ఎంపీటీసీ భోగ రమేష్, దండు రఘు, కుదురుపాక ప్రవీణ్, ఏ.వి.జి. నరేష్, ముసుకు రాజేశ్వర్, మండల కిషన్ కేత్ అధ్యక్షులు బూత్ పురం మహిపాల్, తెలంగాణ ముద్దుబిడ్డ, మోర్తాడ్ వాసి, అమెరిక లో హోల్డర్ గ్రీన్ కార్డు పొంది నివాసముంటున్న చింత ఉషారాణిని సీఎం రేవంత్ రెడ్డి కలిసి అభినందించడం పట్ల మోర్తాడ్ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు సర్వత్రహర్షతి రేఖలువ్యక్తం చేస్తున్నారు.

# మార్కండేయ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా రావుల నవీన్



నూతన కమిటీ అధ్యక్షుని సన్మానిస్తున్న యువజన విభాగం సభ్యులు

అక్షర విజేత రాజేంద్రనగర్ మైలార్దేవపల్లి డివిజన్ మార్కండేయ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను మార్కండేయ నగర్ నవోదయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షులుగా రావుల నవీన్, ఉపధ్యక్షులుగా మల్లేష్ ప్రధాన కార్యదర్శిగా మధుగౌడ్,సహాయ కార్యదర్శిగా సురేష్, కోశాధికారిగా భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా చింటూ రెడ్డి,రాజు, శశిరాజ్,వెంకటేష్, విజయ్ యాదవ్, సాయియాదవ్,శివ, బాలాజీ,కాలరాజు,శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ,వీరాంజనేయ స్వామి దేవాలయం అసోసియేషన్ కమిటీ సమన్వయంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని నూతన కమిటీ అధ్యక్షుడు రావుల నవీన్ కుమార్ తెలిపారు.అనంతరం నూతన కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన నవీన్ కుమార్ ను నవోదయ యువజన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

## స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని అభాగ్యులకు అన్నదానం



అక్షర విజేత, గోపాలపురం,తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం. గౌరీపట్నం గ్రామంలో ఉన్న నిర్మలగిరి మేరీ మాత ఆలయం వద్ద ఆదివారం2004, 2005 గౌరీపట్నం పదవ తరగతి, బ్యాచ్ అందరూ గౌరీపట్నం మేరీమాత ఆలయం వద్ద ఉన్నటువంటి వృద్ధులు వికలాంగులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది స్నేహితులందరూ కలిపి కేక్ కట్ చేసుకుని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో భాగంగా పోలుమాటి నాని,పెనుమాక వెంకటేష్. మనెల్లినాని, బోనగిరి ప్రదీప్, బోనగిరి గణేష్,దేగపాటి రమేష్,మారిసెట్టి నాగేశ్వరరావు, పాతినిచ్చి శ్రీను, నూతంగి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## కళ్యాణం లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



అక్షరవిజేత:-భూర్గంపహాడ్,బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డ్ వద్ద గల రైతు వేదిక హాల్,వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కళ్యాన్న లక్ష్మి,షాదీముబారక్ చెక్కులు లబ్దిదారులకు పినపాక యం పాయం వెంకటేశ్వరులు పంపిని చేసారు,మరియూ భూర్గంపహాడ్ తహాశీల్దార్ యమ్డి ముజాహిద్ ఈ క్రయక్రమంలో వేదిక పై పాల్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు గురించి చెప్పరు,దేశంలో ఎక్కడ లేని విద్దంగా తెలంగాణ ను కాంగ్రెస్ పార్టీ అబివృద్ధి పాదం తీసుకు వెళుతుంది అని అన్నారు యమ్ యల్ ఏ పాయం వెంకటేశ్వరులు అన్నారు,ఇల్లు లేని వారికి ఇ మ్దిరమ్మ ఇల్లు , మరియు కొత్త రేషన్ కార్డులు త్వ రాలోని వుంటాయి అని తెలిపేరు,ఈ కార్యక్రమములో తహాశీల్దార్ యమ్డి ముజాహిద్ రెవెన్యు సిబ్బంది పల్గున్నారు,మరియు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో వచ్చేరు..

## ఆరేళ్ల చిన్నారిపై కామాంధుడు అఘాయిత్యం



అక్షర విజేత తల్లాడ:ఆరేళ్ల చిన్నారిపై ఓ కామాంధుడి అఘాయిత్యం తల్లాడ మండల పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. తల్లాడ మండల పరిధిలో ఓ గ్రామంలో ఆదివారం మధ్యాహ్న సమయంలో ఆరేళ్ల చిన్నారి ఇంటిముందు ఆడుకుంటుండగా చిన్నారి తల్లిదండ్రులు పనులు నిమిత్తం వెళ్లగా ఒంటరిగా ఆడుకుంటున్న చిన్నారిని గమనించి అదే గ్రామానికి చెందిన బానోతు రవి తన ఇంట్లోకి తీసుకువెళ్లి అఘాయిత్యం చేస్తుండగా సమాచారం అందుకున్న చిన్నారి తల్లి వినోద్ ఇంటికి వెళ్లి తలుపులు తెరిచి చూడగా చిన్నారిపై కామాంధుడు అగయిత్యం చేస్తూ కనిపించగా తల్లి గట్టిగా అరవడంతో వినోద్ అక్కడి నుంచి పారిపోయాడు. విషయం గమనించిన తల్లిదండ్రులు తల్లాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై కొండలరావు ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేసి వినోద్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. చిన్నారిని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అక్షర విజేత

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా

సుప్రీంకోర్టు తీర్పుతో 59 కులాల మధ్య గొడవ తప్పదు...



**అక్షరవిజేత,భీమవరం :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు 59 కులాల మధ్య గొడవ పెట్టారని, దేశ ప్రజయోజనాలు తాకట్టు పెట్టి 59 కులాల మధ్య చిచ్చు రేపుతున్నారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆర్గనైజర్ కోనా జోషప్ అన్నారు. భీమవరం అంబేద్కర్ సెంటర్ లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. జోషప్ మాట్లాడుతూ రాష్ట్రపతి పరిధిలో గల 241 ఆర్టికల్ ప్రకారం కాకుండా తీర్పు రావడం దురదృష్టకరమని అన్నారం అడ్వకేట్ తాళ్లూరి మధు మాట్లాడుతూ మిగతా కులాల శ్రేయస్సు కోరి రివ్యూ పిటిషన్ చేసి తీర్పు ఫ్రీజ్ చేయాలని కోరారు. దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్ మాట్లాడుతూ ఈ తీర్పు ను అంగీకరిస్తే భవిష్యత్ లో పూర్తి రిజర్వేషన్ పూర్తిగా తీసివేయడానికి కూడా కేంద్ర ప్రభుత్వం వెనుకడదని అన్నారు. కార్యక్రమంలో ఇల్లూరి సంపత్ కుమార్, గొల్లమండల స్టాన్లీ జొన్స్, భీమవరం యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బేతాళ కమలకర్, ఇది రవికుమార్, బుంగా ఆదాము, గోల్లా రాజుకుమార్, పట్టేం సుధాకర్, జి దినేష్, పాలపర్తి జోనా, పిల్లి అమల్యరావు, విపర్తి సత్యవేణి, మాణిక్యాలరావు, శాంతకుమారి, రంజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పు 6:1చెల్లదు




**అక్షరవిజేతభీమవరం:** సుప్రీం కోర్ట్ తీర్పులు ఏవైనా రాజ్యాంగానికి లోబడి ఉండాలి. సుప్రీంకోర్టు, పార్లమెంట్, రాష్ట్రపతి, రాజ్యాంగానికి లోబడి పనిచేయాలి. ఆర్టికల్ 341ప్రకారం సుప్రీంకోర్టుకి వర్గీకరణ చేసే హక్కులేదు. ఆర్టికల్ 341ను సవరించిన తర్వాతే సుప్రీంకోర్టుకు అ అధికారం వస్తుందని అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల. భరత్ తెలిపారు. ఆర్టికల్ 14,15,16,18ప్రకారం దళితులకు రాజ్యాంగం అన్ని హక్కులు ప్రసాదించింది. సోమవారం తీర్పును పునఃసమిక్ష చేయామని రివ్యూ పిటిషన్ వేయనున్నట్లు భరత్ తెలిపారు

# ఎమ్మార్పీఎస్ నాయకుడు ఏపూరి రాజు మాదిగకు ఘన సన్మానం

అభినందనలు తెలిపిన బీసీ సంఘం నాయకులు.



**అక్షరవిజేత కోదాడ**గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనీ వర్గీకరణకు అనుకూలంగా 7 గురు ప్రధాన న్యాయ మూర్తుల ద్వారా సుప్రీంకోర్టులో తీర్పురావడాన్ని అభినందిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ను బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ లు విద్యార్థి నేతలు ఆదివారం నాడు వ్యవసాయ మార్కెట్ లో ఘనంగా సన్మానించి అభినందించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో గత 20 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ గారి వెన్నంటు ఉండి కోదాడ నియోజకవర్గ పరిధిలో వర్గీకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన కమిటీలు వేస్తూ సంఘ బలోపేతానికి కృషిచేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ముందుండి నడిపిన ఉద్యమ నాయకుడు ఏపూరి రాజు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ గారి పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణను సాధించుకున్నామని నాతో పాటు 20 సం ఉద్యమ పోరాటంలో పాల్గొన్న కోదాడ నియోజకవర్గ %వీ=ా% రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, పట్టణ, సీనియర్ నాయకులు, మాదిగ జాతి బిడ్డలకు, మేధావులకు విద్యావేత్తలకు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల మిత్రులకు ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని సమాజానికి చూపించిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ప్రతినిధులకు అలాగే నాకు ఇంతటి ఘన సన్మానాన్ని చేసిన బీసీ సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బచ్చలకూరి వెంకన్న, కోదాడ మండల ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ పిడమర్తి పెద వెంకట్రావు, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ, బీసీ సంఘం నాయకులు దొంతగాని నాగేశ్వరావు గౌడ్ సురగాని పరశురాం రాజుల మని తేజ లిక్కి ఉపేందర్ పోలంపల్లి పండు తదితరులు పాల్గొన్నారు

# సముద్రంలా తలపిస్తున్న పట్టాదారుల వరిపంట పొలాలు

నేటికీ పరిశీలించని జిల్లా ఉన్నతాధికారులు

జిల్లా అధికారులకు విన్నవించుకున్న గాని -

స్పందించడం లేదని భాదిత రైతుల ఆవేదన

లక్షలు పోసి పంటలు పండిస్తే -

కృష్ణానది వర్షపు నీటివల్ల నీట మునిగిన మా పంటలు

మేము చస్తే మా శవాలపై పూలదండలు

వేయడానికి వస్తారా అంటున్న బాధిత రైతులు

రామాంజనేయులు,శ్రీనివాసులు భీమన్న,గోవిందమ్మ



**అక్షర విజేత గద్వాల బ్యూరో** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం భీంపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచు రామాంజనేయులు,వారి అన్నదమ్ములు గల పొలం సర్వేనెంబర్ 259/క గల పొలం 16 ఎకరాల పొలం రేకులపల్లి గ్రామ శివారులో ఉన్నది.కృష్ణానది పరివాహక నది కాబట్టి పక్కనే ఉన్న పట్టాదారు రైతులు రామాంజనేయులు వారి అన్నదమ్ములు శ్రీనివాసులు భీమన్న,గోవిందమ్మ లకు చెందిన పట్టా పొలంలో కృష్ణానది నీరు ఎక్కువైన సమయంలో వీరి పంట పొలాలకు చేరుకొనడం జరుగుతుంది.పొలంలో ప్రతి సంవత్సరం ఏ పంట వేసినా గానీ,నీట మునగడం జరుగుతుంది. ఇప్పటికే పొలంలో వరినాట్లు వేయడం చేతికి వస్తుందనుకున్న పంట పొలం వర్షపు నీరు పొలంలోకి చేరుకోవడం వల్ల, పంట పొలాలు గంగలోనే ఈ సమస్యపై జెన్కో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన గాని,ఇప్పటివరకు స్పందించడం లేదని కలెక్టర్ కి ఆర్డీవో కి వినతి పత్రం అందజేశామని అన్నారు. ఈ సమస్యపై ఇప్పటివరకు వారి నుండి కూడా స్పందన కరువైందని రైతులు రామాంజనేయులు, శ్రీనివాసులు,భీమన్న గోవిందమ్మ, ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కృష్ణానది పక్కన ఉన్న పొలాలకు జెన్కో డిపార్ట్మెంట్ వారు అప్పటి కాంట్రాక్టర్ రేకులపల్లి హనుమంతు రెడ్డి వారికి కావలసిన పొలాలకు మాత్రమే హద్దురాలను పాతించి, ప్రక్కనే కృష్ణానది పక్కన ఉన్న మా పంట పొలాలకు హద్దురాలు పాతి ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటివరకు నష్టపరిహారం జాబితాలో మా పేర్లను నమోదు చేయించి,పంట నష్టపరిహారం అందే విధంగా కలెక్టర్,ఆర్డిఓ చొరవ చూపాలని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మా పంట పొలాలలో జెన్కో డిపార్ట్మెంట్ తరపున మా పంట పొలాలకు సర్వే చేయించి హద్దురాలను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు.

# అరకులోయ గురుకుల కళాశాలలో సొంత మెను అమలు.

అధికారుల ఆదేశాలు బేఖాతర్.

మండిపడుతున్న తల్లిదండ్రులు. పర్యవేక్షించని ఉన్నతాధికారులు

**అక్షర విజేత అరకులోయ**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ పట్టణంలోని ఏపీ గురుకుల బాలుర కళాశాలలో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా సొంత మెనూ అమలు చేస్తూ విద్యార్థులను అగచాట్లకు గురిచేస్తున్నారు. వాస్తవానికి ఆదివారం కళాశాలలో బిర్యానీ చికెన్ అరటిపండు పెరుగు రసం ఇవ్వవలసి ఉంది.అయితే ఈ నెల నాలుగవ తేదీ ఆదివారం బిర్యాని చికెన్ అరటిపండు పెరుగుకు స్వస్తి పలికి కేవలం రైస్, గుడ్డు,పప్పు, రుచి లేని రసం పెట్టడంతో తల్లిదండ్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెనూ అమలు చేయాలని మెనూ చార్ట్ బోర్డ్ పై ఉంచాలని చెబుతున్నప్పటికీ నిర్వాహకులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సక్రమంగా మెనూ అమలు చేయకుండా ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని తల్లిదండ్రులతో పాటు ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం అంటేనే ప్రతి ఒక్కరికి చికెన్ వంటకం గుర్తుకువస్తుంది.ఆ ఆశయం తోనే ప్రభుత్వం ఆదివారం మెనూలో చికెన్ వంటకాన్ని తప్పనిసరి చేసింది. అయితే అరకులోయ గురుకుల బాలుర కళాశాలలో మాత్రం అందుకు భిన్నంగా



నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ అధికారుల ఆదేశాలను ధిక్కరిస్తూ చికెన్ పెట్టకుండా బిర్యాని వండకుండా కేవలం రైస్,గుడ్డు, రసం,పప్పుతోనే సరిపెట్టడంతో అనేక మంది విద్యార్థులు అసంతృప్తితో రగిలిపోతున్నారు. తమ ఆవేదనను బయటకు చెప్పలేక నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించలేక ఉండిపోతున్నారు.ఈ సంఘటన తల్లిదండ్రులను మానసిక ఆందోళనకు గురి చేస్తుండగా ప్రజాసంఘాలకు ఆగ్రహాన్ని తెప్పిస్తుంది.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ గురుకుల ముఖ్య కార్యదర్శి తక్షణమే స్పందించి అరకులోయ గురుకుల కళాశాలలో ప్రభుత్వ ఆదేశాలకు భిన్నంగా జరుగుతున్న సొంత మెనూ అమలపై ప్రత్యేక విచారణ జరిపించి నిర్వాహకులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గిరిజన సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. అరకులోయ గురుకుల బాలుర కళాశాలలో జరుగుతున్న అద్వాన్న సొంత మెనూ అమలుపై ఏటిడబ్ల్యూఓ మల్లికార్జున రావు వివరణను కోరగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఆదేశించిన విధంగా మెనూ అమలు చేయాలని ఇష్టరాజ్యంగా సొంతమేను అమలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అరకులోయ బాలుర కళాశాలలో ఆదివారం ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా జరిగిన సొంత మెనుపై ప్రిన్సిపల్ వార్డెన్ వివరణ కోరతామని అందుకు తగిన విధంగా తదుపరి చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.



Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com